| 59 | గ్రామ కంఠం | --- | 3-77 | రెడ్లం ప్రసాద్ తండ్రి నాయుడు | పుంజ | ధర్మాల బుజ్జమ్మ | తెల్లం రాజులు | రెడ్లం సాయి దుర్గ ప్రసాద్ | రోడ్డు | ఏసి షీట్ హౌస్ , మరుగు దొడ్డి | జామ-1, బాదం-1 |
| 60 | గ్రామ కంఠం | --- | 2-55 | రెడ్లం మల్లమ్మ భర్త నాయుడు | పుంజ | ధర్మాల బుజ్జమ్మ | తెల్లం రాజులు | ఖాలీ స్థలం | రెడ్ల ప్రసాద్ | ఏసి షీట్ హౌస్ | --- |
| 61 | గ్రామ కంఠం | --- | 3-101 | తెల్లం రాజులు తండ్రి సూరయ్య | పుంజ | రెడ్లం ప్రసాద్ | దారి | ఖాలీ స్థలం | రోడ్డు | తాటాకు ఇల్లు, మరుగు దొడ్డి | బత్తాయి -1 |
| 62 | గ్రామ కంఠం | --- | 3-76 | ధర్మల బుచ్చమ్మ భర్త బైరాగి | పుంజ | పైడ ముత్యాలు | రెడ్లం ప్రసాద్ | ఖాలీ స్థలం | సి.సి. రోడ్డు | తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి | కరివేపాకు -1, జామ-3, సీతా ఫలం -2, వేప-2, కొబ్బరి-1, తాడి -1 |
| 63 | గ్రామ కంఠం | --- | 4-61 | పైదా ముత్తయ్య తండ్రి కన్నయ్య | పుంజ | టెంకాయల దుర్గారావు | ధరముల బుజ్జమ్మ | ఖాలీ స్థలం | సి.సి. రోడ్డు | ఏసి శహేట్ షెడ్ , తాటాకు ఇల్లు , ఏసి షీట్ వంట పాక , మరుగు దొడ్డి | సీతా ఫలం -2, జామ-1, మామిడి -1 |
| 64 | గ్రామ కంఠం | --- | 3-73 | టెంకాయల దుర్గారావు తండ్రి సత్యనారాయణ | పుంజ | బందం రాజులు | పైద ముత్యాలు | దారి | సి.సి. రోడ్డు | ఏసి షీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్ , సిమెంట్ గోడలు , ఏసి షీట్ వంట పాక | చింత, మునగ |
| 65 | గ్రామ కంఠం | --- | 3-104 | బంధం రాజులు తండ్రి ముత్యాలు | పుంజ | బందం వెంకటేష్ | టెంకాయల దుర్గారావు | దారి | పంట నాగేశ్వరరావు | తాటాకు ఇల్లు వెదురు గోడలు | --- |
| 66 | గ్రామ కంఠం | --- | 3-104 | బంధం వెంకటేష్ తండ్రి రాజులు | పుంజ | పైద భీమయ్య | బందం రాజులు | దారి | పంట శ్రీను | తాటాకు ఇల్లు | మామిడి -1, అరటి -4 |
| 67 | గ్రామ కంఠం | --- | 3-103 | కుర్సం వెంకటేష్ తండ్రి రంగయ్య | పుంజ | ఖలిస్థలం | కారం భీమయ్య | ఖాలీ స్థలం | దారి | తాటాకు ఇల్లు వెదురు గోడలు | --- |
| 68 | గ్రామ కంఠం | --- | 3-72 | పట్రు చిన్న నాగేశ్వర రావు తండ్రి పెద్ద వెంకటేశ్వర్లు | పుంజ | పంట శ్రీను | టెంకాయల దుర్గారావు | బందం రాజులు | సి.సి. రోడ్డు | ఏసి షీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్ , సిమెంట్ గోడలు , మరుగు దొడ్డి | చింత-1 |
| 69 | గ్రామ కంఠం | --- | 3-71 | పట్రు శ్రీను తండ్రి చిన్న నాగేశ్వర రావు | పుంజ | పైద భీమయ్య | పంట నాగేశ్వరరావు | బందం రాజులు | సి.సి. రోడ్డు | తాటాకు ఇల్లు | --- |
| 70 | గ్రామ కంఠం | --- | 3-70 | పైదా భీమయ్య తండ్రి కన్నయ్య | పుంజ | దారి | పట్రు శ్రీను | దారి | సి.సి. రోడ్డు | ఏసి షీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్ , సిమెంట్ గోడలు , వంట పాక , మరుగు దొడ్డి | --- |
| 71 | గ్రామ కంఠం | --- | 3-70 | పైదా శేఖర్ తండ్రి భీమయ్య | పుంజ | ఖాళి స్థలం | కణితి వంశి | దారి | పొలం | తాటాకు ఇల్లు | --- |
| 72 | గ్రామ కంఠం | --- | 5-73 | పండ ముత్తమ్మ భర్త అర్జయ్య | పుంజ | పండా శ్రీరాములు | దారి | ఖాలీ స్థలం | సి.సి. రోడ్డు | తాటాకు పై కప్పు ఇల్లు , వెదురు గోడలు , తాటాకు వంట పాక | వేప-1, నిమ్మ-1 |

# గాజాలో 12వేలు దాటిన మృతులు

## పలు ప్రాంతాల్లో బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్

### దక్షిణ ప్రాంతంలోనూ దాడులు ఉధృతం



**గాజా, నవంబరు 18:** హమాస్‌ను సమూలంగా నాశనం చేయడమే లక్ష్యంగా భీకర దాడులకు పాల్ప డుతున్న ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్).. ప్రస్తుతం దక్షిణ గాజా ప్రాంతంపై దృష్టి సారిస్తోంది. ఈ క్రమంలోనే కీలకమైన ఖాన్ యూనిస్, రఫా, అల్-షిఫా ఆస్పత్రి ప్రాంతాల్లో పలుచోట్ల బాంబుల వర్షం కురిపిస్తోంది. శనివారం జరిపిన దాడుల్లో దాదాపు 32 మందికిపైగా పాలస్తీనియన్ల ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. దక్షిణ ప్రాంతంలో దాడులను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించిన ఇజ్రా యెల్ సైన్యం.. ఆ ప్రాంతంలోని పాలస్తీనీయులు వెంటనే పశ్చిమ ప్రాంతం వైపు వెళ్లిపోవాలని హెచ్చరికలు జారీ చేసింది. దీంతో ఖాన్ యూనిస్ పట్టణంలో నివసిస్తున్న దాదాపు 4 లక్షల మంది ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. 'సాధా రణ ప్రజలకు ముప్పు పొంచిఉన్న తరుణంలో వాళ్లను ముందే హెచ్చరించాం. సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించాం. హమాస్‌తో జరుగుతున్న యుద్ధంలో సామాన్యులు బలవ్వ కూడదు. క్రాస్‌ఫైర్‌లో వాళ్ల ప్రాణాలు కోల్పో కూడదు.' అని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు అత్యంత సన్నిహితుడు మార్క్ రెజెవ్ మీడియకు తెలిపారు. మరోవైపు ఇజ్రాయెల్ దాడులు ప్రారంభించిన తర్వాత శుక్రవారం వరకు 12 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. ఇందులో 5వేల మంది చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. ఈ గణాంకాలను ఐక్యరాజ్య సమితి విశ్వసించినప్ప టికీ.. సమాచారాన్ని సేకరించడంలో ఇబ్బందులు తలెత్తుతున్న కారణంగా ఎప్పటికప్పుడు వివరాలు నమోదుకావడం లేదని అభిప్రాయపడింది. మరో వైపు శుక్రవారం రాత్రి కాన్ యూనిస్ పట్టణంలోని రెండు అపార్ట్‌మెంట్‌లపై జరిగిన దాడుల్లో 26 మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోగా.. 23 మంది తీవ్రంగా గాయపడినట్లు అక్కడి వర్గాలు వెల్లడించాయి. రాత్రిపూట దాడులకు పాల్పడుతుం డటం వల్ల భారీ సంఖ్యలో సామాన్యులు ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు అల్-షిఫా ఆస్పత్రిలో మృత్యు ఘంటికలు మోగుతున్నాయి. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఐసియు)లో చికిత్స పొందుతున్న 22 మంది రోగులు మృత్యువాత పడినట్లు ఆస్పత్రి డైరెక్టర్ మహమ్మద్ అబు సల్మియా తెలిపారు. మిగిలిన రోగులూ త్వరలోనే చనిపోయే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అల్-షిఫా మరణాలకు అమెరికా అధ్యక్షుడు జోబైడెనే బాధ్యుడని హమాస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఆహార సంక్షోభం దిశగా గాజా ప్రయాణిస్తోందని ఐక్యరాజ్య సమితి సంస్థలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఇజ్రా యెల్ యుద్ధ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. రఫా సరిహద్దు గుండా గాజాలోకి రోజుకు రెండు డీజిల్ ట్యాంకర్ల ప్రవేశానికి అంగీకరించింది.

**గాజా కిండర్‌గార్టెన్‌లో రాకెట్ లాంచర్లు!**

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. యుద్ధం ప్రారంభమై నెల రోజులు గడిచి పోయింది. గాజాస్ట్రిప్‌లో ఇజ్రాయెల్ దాడులు మరింత తీవ్రం చేస్తున్నది. ఇప్పటివరకు 12 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఐక్యరాజ్య సమితి, పాలస్తీనా ప్రభుత్వం గాజాస్ట్రిప్‌లో మానవతా సాయం అందించేందుకు కాల్పుల విరమణను ప్రకటించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తెస్తున్నాయి. ఇటీవల ఐడిఎఫ్ గాజాలో అల్ షిఫా ఆస్పత్రిని ఆధీనంలోకి తీసుకున్నాయి. ఆస్పత్రిలోకి సైన్యం ప్రవేశించడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే, ఆస్పత్రి, పాఠశాలల్లో హమాస్ కార్య కలాపాలు కొనసాగిస్తుందంటూ ఆస్పత్రిలో పెద్ద ఎత్తున ఆయుధాలను దాచిపెట్టినట్లు పేర్కొంది. ఈ మేరకు ఆయుధాలకు సంబంధించిన ఫొటోలను విడుదల చేసింది. తాజాగా కిండర్ గార్టెన్‌లోనూ రాకెట్ లాంచర్లు, మోర్టార్ షెల్స్ ఉన్న ఫొటోలను ఇజ్రాయెల్ సైన్యం విడుదల చేసింది. 'కిండర్‌గార్టెన్ లలో బొమ్మలు భద్రపరచాలి.. మారణాయుధాలు కాదు' అంటూ ఇజ్రాయెల్ సైన్యం విడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. విడియోలో ఇరుకైన గది మూలలో మోటార్ షెల్స్ కనిపిం చాయి. మరోపాఠశాలలో రాకెట్ లాంచర్లు, మందు గుండు సామగ్రి కనిపించాయి. అయితే, యుద్ధం నేపథ్యంలో వందలాది మంది ఆస్పత్రుల్లో ఆశ్రయం పొందుతున్నారు. హమాస్ పౌరులను మానవ కవచంగా ఉపయోగించుకుంటోందని, పాఠ శాలలు.. ఆస్పత్రుల్లో దాచిపెడుతుందని ఇజ్రాయెల్ ఆరోపిస్తున్నది.

# ధూమపానంతో యేటా 13 లక్షల కేన్సర్ మరణాలు!



**న్యూఢిల్లీ, నవంబరు 18:** ధూమపానం కారణంగా కేన్సర్ బారినపడి భారత్ సహా ఏడు దేశాల్లో 13 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ వివరాలు ప్రముఖ వైద్య పత్రిక 'ద లాన్సెట్స్ ఇ క్లినికల్ మెడిసిన్ జర్నల్'లో ప్రచురిత మయ్యాయి. ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ రీసెర్చ్ ఆన్ కేన్సర్, క్వీన్స్ మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్, కింగ్స్ కాలేజ్ శాస్త్రవేత్తలు ఈ పరిశోధనలో పాలుపంచు కున్నారు. ప్రపంచవ్యాప్తంగా యేటా సంభవిస్తున్న కేన్సర్ మరణాల్లో సగానికి పైగా..భారత్, చైనా, రష్యా, అమెరికా, బ్రిటన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా దేశాల్లోనే సంభవిస్తున్నాయని ఈ కథనం తెలి పింది. ధూమపానం, మద్యపానం, ఊబకాయం తోపాటు హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ (హెచ్‌పివి) ఇన్‌ఫెక్షన్లు వంటి ముప్పు అంశాల వల్ల యేటా 20 లక్షల మందికిపైగా బలవు తున్నట్లు వివరించింది. ఇవి నివారించదగ్గ కారణాలేనని పేర్కొంది. వీటితో చోటుచేసుకుం టున్న అకాల మరణాల వల్ల యేటా 3 కోట్ల యేళ్ల జీవన కాలానికి గండిపడుతున్నట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. కేవలం ధూమపానం వల్లే 2.08 కోట్ల సంవత్సరాల జీవన కాలాన్ని ప్రజలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గర్భాశయ ముఖద్వార కేన్సర్‌తో ప్రతి రెండు నిమిషాలకు ఒకరు చొప్పున చనిపోతున్నారు. ఇందులో 90 శాతం మరణాలు అల్ప, మధ్యాదాయ దేశాల్లోనే సంభవిస్తున్నాయి. సమగ్ర స్క్రీనింగ్, హెచ్‌పివి, టీకా కార్యక్రమాలతో వీటిని బాగా తగ్గించొచ్చు. భారత్‌లో పురుషుల్లో తల, మెడ కేన్సర్‌తో ఎక్కువ మంది చనిపోతున్నారు. మహిళల్లో పునరుత్పత్తి వ్యవస్థల్లో సంభవించే కేన్సర్లతో అధిక శాతం మంది ప్రాణాలు కోల్పోతున్నారు. మిగతా దేశాలు, ధూమపానం కారణంగా సంభవిస్తున్న కేన్సర్లతో ఎక్కువ జీవన కాలాన్ని నష్టపోతున్నాయి. అమెరికా, బ్రిటన్ వంటి దేశాలతో పోలిస్తే భారత్, దక్షిణాఫ్రికాల్లో గర్భాశయ ముఖద్వార కేన్సర్ స్క్రీనింగ్ తక్కువగా జరుగుతోంది.

(తరువాయి 6వ పేజిలో)

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# కొవ్వలి సేవలు అభినందనీయం

- నరసాపురం ప్రాంతంలో మంచి సేవలు అందించారు
- తెల్గా కళ్యాణ మండపానికి కోటిన్నర సాయం ప్రశంసనీయం
- ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



నరసాపురం : ప్రభాతవార్త : నరసాపురం లో గన్నాబత్తుల పెద్ద తాత, తెలగా కళ్యాణ మండపం రూ:1.50 కోట్లతో ఆధునికరించిన కళ్యాణ మండపంను శనివారం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తో కలిసి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దాత కొవ్వలి యాతిరాజా రామ్మోహన్ నాయుడు (కొవ్వలి ఫౌండేషన్) ఉన్నత స్థితిలో అమెరికాలో స్థిరపడి సొంత ఊరి నీ మర్చిపోకుండా తన పుట్టిన ఊరికి ఏదో ఒకటి చేయాలని దాతృత్వంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, నర్సాపురంలో తెల్లగా కళ్యాణ మండపంలో ఆధునికరణ చేసేందుకు కోటి 50 లక్షలు విరాళంగా ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం వల్ల తరతరాలు కూడా వారి పేరు గుర్తు ఉంటుందని మంత్రి అన్నారు. అందరూ ఐక్యమత్యంతో మరెన్నో మంచి కార్యక్రమాలకు నాంది పలకాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా స్థానిక ప్రభుత్వ చీఫ్ విప్ క్యాంప్ కార్యాలయం వద్ద ఉపముఖ్యమంత్రి మరియు దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ కు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు పుష్పగుచుముల అందజేసి స్వాగతం పలికారు పలువురు ప్రజాప్రతినిధులను పార్టీ నాయకులు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వైస్ చైర్మన్ కామన నాగిని మున్సిపల్ కౌన్సిలర్లు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చదవడం నాకిష్టం చదివించడం ఇంకా ఇష్టం

## - గ్రంథాలయంలో విద్యార్థులు - ర్యాలీ నిర్వహణ

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం గ్రేడ్ వన్ గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులను పుస్తకాలు చదివించడం... "చదవడం నాకిష్టం కార్యక్రమం" నిర్వహించారు శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు విశేషంగా పాల్గొన్నారు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి సుధీర్ మోహన్ నిర్వహణలో "క్విజ్ పోటీలు"జరిగాయిస్కోరర్ గా జీవన్ కుమార్ వ్యవహరించారు.. వకృత్వ పోటీ లను నిర్వహించారు. వ్యాసరచన పోటీలు..టి.సూర్యం బాబు.. మ్యూజికల్ చైర్స్ పోటీలు ఆత్మారి రమ, తాడిప్రిన్స్ ప్రవీణ్, ఏలూరు సాయిరాంలు నిర్వహించారు. . ఈ పోటీలలో మున్సిపల్ స్కూల్స్ ఆదిత్య స్కూల్ సన్రైన్ స్కూల్ సంసిద్ధ భాష్యం చైతన్య సికిలే తదితర స్కూల్స్ నుండి పాల్గొన్నారు తదనంతరం విద్యార్థిని విద్యార్థులతో "గ్రంథాలయాలపై అవగాహన ర్యాలీ"ని నరసాపురం పురవీధులలో నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ఆర్ వి సుబ్బారావు కొప్పర్తివిజయ్ కుమార్ తోట శ్రీనివాస్ జి శ్రీనివాస్ నాగరాజు నరసింహ గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని లైబ్రేరియన్ జి ఎస్ ఎల్ కుమారి పర్యవేక్షించారు.





# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దు : ఆళ్ల నాని



**ప్రభాతవార్త–ఏలూరు :** ప్రజా సమస్యల పరిష్కారంలో అరసత్వం వహించకుండా సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మాజీ ఉపముఖ్యమంత్రి, వైసీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఆదేశించారు. స్థానిక 8వ డివిజన్ 57వ సచివాలయ పరిధిలో ఇటీవల నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన గ్రీవెన్స్ ల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సంబంధిత అధికారులతో ఆయన శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి పరిష్కరించాలని అన్నారు. అర్హులై ఉండి కూడా ఏదైనా సాంకేతిక కారణాలతో పథకాలు అందని వారికి సంబంధిత సమస్యలను సరిచేసి పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 57వ సచివాలయ పరిధిలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం 40 లక్షల రూపాయల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు,కార్పొరేటర్ వంకదారు ప్రవీణ్, నగర కమిషనర్ వెంకటకృష్ణ, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**–చరిత్రలో నిలిచి పోయేలా ప్రజా పాలన :**

దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించేలా సీఎం జగన్ ప్రజారంజకమైన పరిపాలన అందిస్తున్నారని ఆళ్ల నాని పేర్కొన్నారు. 124వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం స్థానిక 29వ డివిజన్ లంకపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ళలో సంక్షేమ పథకాలతో పాటు విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు పెద్దపీట వేయడం ద్వారా పేదరిక నిర్మూలనకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గత తెదేపా పాలనలో జన్మభూమి కమిటీలు ప్రజలను వేధించాయని, నేడు సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా సిఫార్సులకు తావు లేకుండా, వివక్ష చూపకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి నేరుగా లబ్ధి చేకూరుస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు ప్రస్తావించిన పలు సమస్యల పరిష్కారానికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కూడలిలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. 8వ సచివాలయంలో సంక్షేమ అభివృద్ధి పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ షేక్ నూర్జహాన్, కార్పొరేటర్ ఉచ్చుల సుజిత సన్నీ, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవులు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, వైసిపి నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, జిల్లా కోశాధికారి మంచెం మైబాబు, కోఆప్షన్ సభ్యులు జాన్ గురునాథ్, డిప్యూటీ మేయర్, నూకపెయ్యి సుధీర్ బాబు, నగర కమిషనర్ వెంకటకృష్ణ, తహసిల్దార్ సోమశేఖర రావు, పలు శాఖల అధికారులు, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు క్రీడా కిట్లు పంపిణీ చేసిన సినీగేయ

## రచయిత చేగొండి అనంత శ్రీరామ్



ప్రభాతవార్త–ఏలూరు : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలలో రాణించాలనే ఉద్దేశంతో తపన ఫౌండేషన్ ద్వారా యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లను పంపిణీ చేయటం అభినందనీయమని ప్రముఖ సినీగేయ రచయిత చేగొండి అనంత శ్రీరామ్ అన్నారు. ఏలూరు 50వ డివిజన్ చొదిమెళ్ళలోని బండి రామకృష్ణ నివాసం వద్ద ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో తపన ఫౌండేషన్ ద్వారా వాలీబాల్, క్రికెట్ కిట్లను 27, 29, 50వ డివిజన్ కు చెందిన యువతకు అనంత శ్రీరామ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అనంత శ్రీరామ్ మాట్లాడుతూ సంపాదించిన దాంట్లో సమాజానికి వీలైనంత తిరిగి ఇవ్వాలనే కోరికతో 2008లో తపన ఫౌండేషన్ ఏర్పాటు చేసి గత 15 సంవత్సరాలుగా ఏలూరు జిల్లాలో వివిధ సేవలందిస్తున్న గారపాటి సీతారామాంజనేయ చౌదరి స్నేహితులు కావటంతో అయన చేస్తున్న మంచి కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామి అవ్వాలనే ఉద్దేశంతో ఫౌండేషన్ తరపున పాల్గొనడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో 50 క్రికెట్ కిట్లు, 150 వాలీబాల్ కిట్లను వివిధ టీములకు అందించడం జరుగుతోందన్నారు. యువత క్రికెట్, వాలీబాల్ కిట్లను సద్వినియోగం చేసుకుంటూ తమలో దాగివున్న ప్రతిభ, నైపుణ్యత సామర్థ్యాలను వెలికి తీసి క్రీడలలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. యువకుల కోరిక మేరకు అనంత శ్రీరామ్ కొద్దిసేపు సినిమా పాటలు పడి అలరించారు. ఈ కార్యక్రమంలో నగరపాటి సత్యనారాయణ, నడపన ధాన భాస్కర్, ఆర్కె, తపన ఫౌండేషన్ కొండేటి రమేష్, సరస్వతి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ అభిమానులకు ముదునూరి కానుక

ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం కాటన్ పార్క్ లో క్రికెట్ అభిమానులకు పండగ వాతావరణాన్ని తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాద్ రాజు మంచి ఏర్పాటు చేశారు. బిగ్ స్క్రీన్ పై వరల్డ్ కప్ ఫైనల్స్ చూసేందుకు అభిమానులకు మంచి అవకాశం కల్పించారు. ఆస్ట్రేలియా టీం ఇండియా మధ్య జరిగే ఈ ఫైనల్స్ పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది .క్రికెట్ పట్ల గల అభిమానం ఆయన చాటుకున్నారు .అభిమానులు ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు కాటన్ పార్క్ కి వచ్చి బిగ్ స్క్రీన్ పై ఈ పోటీలను తిల గించవచ్చు. ఈ మేరకు గ్రూపులలో ఫేక్సీలను కూడా విడుదల చేశారు.




# జగన్ పాలనలో సామాజిక విప్లవం

# మంత్రి కారుమూరి

- నేరుగా పేదల ఖాతాల్లోకి 2.4 లక్షల కోట్లు
- బీసీలను నిండా ముంచింది చంద్రబాబు
- తణుకు సాధికారిక యాత్రలో పలువురు మంత్రులు
- ఆకట్టుకున్న యువత బైక్ ర్యాలీ









అత్తిలి - ప్రభాతవార్త తణుకు నరేంద్ర సెంటర్ :పశ్చిమగోదావరి జిల్లా తణుకులో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు జనం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు వేలాదిగా తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి మహిళలు, యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు. రాష్ట్ర పౌర సరఫరాలు,వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో తణుకు భాష్యం పబ్లిక్ స్కూల్ నుంచి నరేంద్ర సెంటర్ వరకు బస్సు యాత్ర జరిగింది. ఈ యాత్రలో మంత్రి కారుమూరి తో పాటు మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, మెరుగు నాగార్జున, జోగి రమేష్, ఎంపీ నందిగాం సురేష్ తదితరులు యాత్రలో పాల్గొనగా, ర్యాలీకి ముందు వరుసలో యువత బైక్ లతో సందడి చేశారు. ప్రజలు పూలు జల్లుతూ, హారతులు ఇస్తూ యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం నరేంద్ర సెంటర్ నందు జరిగిన భారీ బహిరంగ సభలో శాసన మండల చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, డిప్యూటీ సీఎం దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, హోం మంత్రి తానేటి వనిత, మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ, మెరుగు నాగార్జున, జోగి రమేష్, ఎంపీలు నందిగం సురేష్, మార్గాని భరత్, ఎమ్మెల్సీలు పోతుల సునీత, వంక రవీంద్ర పలువురు ప్రజా ప్రతినిధులు ఈ సభలో పాల్గొన్నారు. రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ మన రాష్ట్రం ముఖ్యమంత్రి జగన్ సామాజిక విప్లవం, సంక్షేమ పాలన గురించి వివరించారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం చేసింది జగన్ ఒక్కరే అని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. పార్టీలకు అతీతంగా పేదల అభ్యున్నతికి కృషి చేస్తూ సామాజిక న్యాయం చేస్తున్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఒక్కరే నని మంత్రి నాగేశ్వరరావు అన్నారు. మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ జరగని విధంగా వెనుకబడిన వర్గాల వారికి న్యాయం జరిగిందన్నారు. అందుకే ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర చేస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల కోసం కష్టబడే ముఖ్యమంత్రి జగన్ ఒక్కరే అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు బిసి లను ఎస్సి లను చులకనగా మాట్లాడిన వ్యక్తిగా నిలిచిపోతారాన్నారు. అలాంటి వ్యక్తి పరిపాలనలో ప్రజల సొమ్ము అడ్డంగా దోచుకోవడం తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. సీఎం జగన్ 2.40 లక్షల కోట్ల రూపాయలను డైరెక్ట్ గా పేదల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు మాట్లాడుతూ సామాజిక సాధికారత అనేది కొన్ని పార్టీలకు ఒక నినాదం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి అది విధానం అన్నారు. దళిత వర్గానికి చెందిన నన్ను మండలి చైర్మన్ చేశారన్నారు. బీసీలకు 56 కార్పొరేషన్లు ఇచ్చి వారికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. సంచార జాతుల వారికి సైతం కార్పొరేషన్ పెట్టి రాజకీయ భాగస్వామ్యం కల్పించారనీ తెలిపారు. నవరత్నాల ద్వారా పేద వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాల అమలు చేయడం జరిగిందని తెలిపారు.

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో పేదరికం బాగా తగ్గిందని స్పష్టం చేశారు. రాష్ట్రమంతా జల్లెడ పట్టి ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్న ఘనత మన సీఎం జగన్ దే అన్నారు. వెనకబడిన వర్గాల ప్రజల విద్య, వైద్యం కోసం జగన్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాల వారిని చట్ట సభల్లో సముచిత స్థానం కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్ దే అన్నారు. చంద్రబాబు హయాంలో వెనకబడిన వర్గాల వారిని బానిసలుగా చూశారని, మన ప్రభుత్వంలో వారిని అందలం ఎక్కించామన్నారు . మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ సామాజిక సాధికారతకు మంచి ఉదాహరణ తణుకు పట్టణమే. ఇక్కడ బిసి నాయకుడు కారుమూరిని మంత్రిగా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దే అన్నారు. ఒక అబద్ధం 14 ఏళ్ళు పాలించిందనీ అదే చంద్రబాబు అన్నారు. పేదోడికి జబ్బు చేస్తే చంద్రబాబు ఎప్పుడైనా ఆదుకున్నాడా అని ప్రశ్నించారు? చంద్రబాబు 2014 లో ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్య శ్రీ ను నిర్వీర్యం చేసారని స్పష్టం చేశారు. ఫీజ్ రీయంబర్స్మెంట్ ను సగానికి కోసేసి పేద విద్యార్థులకు అన్యాయం చేసిన ఘనత ఆయనదే అన్నారు. ఎంపీ నందిగాం సురేష్ మాట్లాడుతూ కొంత మంది కోసమే చంద్రబాబు పని చేశారని, అందరికోసం పని చేస్తున్న నాయుకుడు సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. పాదయాత్ర లో పేదల కష్టాలు చూసిన వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మళ్ళీ తణుకు నుంచి కారుమూరి నాగేశ్వరరావు మళ్ళీ గెలుస్తారని ఈ సభ చూస్తుంటేనే తెలుస్తోందన్నారు. సామాజిక సాధికార యాత్రపై విషం కక్కుతున్న రామోజీరావు ఈ తణుకు సభ కు వస్తే సామాజిక సాధికారత అంటే ఏంటో తెలుస్తుందన్నారు. పోతుల సునీత మాట్లాడుతూ బీసీ లను నిండా ముంచిన నాయకుడు చంద్ర బాబు అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి మహిళలకు పెద్ద పీట వేశారన్నారు. కరోనా సమయంలో చేనేత లకు అండగా నిలిచారు సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు . హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ తణుకు సామాజిక సాధికార బస్సు యాత్రను ప్రజలు విజయవంతం చేశారన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సీఎం జగన్ ద్వారానే సాధ్యం అయ్యిందనీ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వెనకబడిన వర్గాలకు జగనన్న అండగా నిలబడుతున్నారనీ అన్నారు. ఎంపీ మార్గాన్ని భరత్ మాట్లాడుతూఎవ్వరు కొడితే లోకేష్, చంద్రబాబు కు దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అవుతుందో ఆయనే మన జగన్ అన్నారు.



# విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను విజయవంతం చేయాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబర్ 18. ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేందుకు సంకల్పించిన విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్రను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి సంబంధిత అధికారులు ఆదేశించారు.శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమావేశ మందిరం నందు విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర–2023 విది విధానాలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించే దిశగా విస్తృత ప్రచారానికి విక్షిత్ భారత్ సంకల్ప్ యాత్ర పేరిట మొబైల్ వ్యాన్ యాత్రను దేశంలోని అన్ని ప్రాంతాల్లో చేపట్టడం జరిగిందన్నారు. పట్టణ, గ్రామాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈనెల 26 నుంచి జనవరి 26వ తేదీ వరకు జిల్లాలోని పంచాయతీలలో యాత్ర సాగుతుందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం నుంచి వాహనాలు జిల్లాకు వస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో మూడు కమిటీలను నియమించడం జరుగుతుందని, వాటిలో స్వాగత కమిటీ, సాంస్కృతిక కమిటీ, ఉత్సవ కమిటీ ఉంటాయన్నారు. గ్రామాలకు వెళ్ళినప్పుడు మండల కమిటీలు, డివిజన్ పరిధిలో ఆర్డీవోలు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. జిల్లాస్థాయిలో అధికారులతో ప్రత్యేక కమిటీ నియమించామన్నారు. అదే మాదిరిగా మండల స్థాయిలోనూ ఎంపీడీవోలు కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలోనూ కమిటీ నియమించాలన్నారు. వాలంటీర్ల ద్వారా ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారులతోనూ అధికారులు మాట్లాడాలని తెలిపారు. ప్రజలను సమీకరించడం, చైతన్య పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ వ్యాన్ ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం కల్పించడంతోపాటు, పథకాల ప్రయోజనాలను వివరించడం, పథకాల పొందిన వారి వద్ద నుండి అభిప్రాయాన్ని సేకరించడం, ఇంకా పథకాలు పొందని వారిని గుర్తించి వారి అర్హత మేరకు ప్రయోజనాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ప్రచార యాత్రను పర్యవేక్షించడానికి కేంద్ర ప్రభుత్వం నుండి ప్రియాంక్ చతుర్వేది (2010) బ్యాచ్ ఐఏఎస్ అధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్పిజి కనెక్షన్లకు ప్రాప్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం, ఆరోగ్యం, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య మొదలైన ప్రాథమిక సౌకర్యాలను అందించడానికి, రూపొందించడం ఒక లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. లాస్ట్ మైల్ డెలివరీని సులభతరం చేయడానికి పౌరులకు అందుబాటులో ఉన్న ప్రయోజనాలు మరియు వివిధ సౌకర్యాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజరు టి శివ రామ ప్రసాదు, డియస్ వో యన్ సరోజ, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి మహేశ్వర రావు, జిల్లా పరిశ్రమలు అధికారి యు ఆది శేషు, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి డా.ఆర్పీ ఆనంద్ కుమార్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు ప్రసాదు, విద్యుత్ శాఖ ఇ ఇ ఫీర్ అహ్మద్ ఖాన్, జిల్లా సర్వే అధికారి కె జాషువా, డ్వామా పిడి యస్టివి రాజేశ్వర రావు, డియర్డిఏ యంయస్ యస్ వేణు గోపాల్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఏ వీరాస్వామి, జిల్లా మత్స్య శాఖ అధికారి ప్రసాదు, పురపాలక సంఘం కమిషనరు యం శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

## షష్ఠి తిరునాళ్ళకు స్తంభం ముహూర్తం



అత్తిలి - నవంబర్ 18( ప్రభాత వార్త ): అత్తిలి వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి షష్ఠి తిరునాళ్ళు సందర్భంగా స్తంభం ముహూర్తాన్ని ఘనంగా నిర్వహించారు. షష్ఠి కమిటీ చైర్మన్ కురెళ్ళ ఉమామహేశ్వరరావు మద్దాల శ్రీనివాస్ , యడ్లపల్లి భద్రం , దామిశెట్టి బాబు , అర్చకులు ఐలూరి కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి మీద కోతులు రోడ్డు మీద కుక్కలు భయాందోళనలో ప్రజలు.



ఆగిరిపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఆగిరిపల్లి లో ఉదయం లేచిన నుంచి రాత్రి 10 గంటల సమయంలో అయినా కోతులు స్వైర విహారం చేస్తున్నాయి. ఇంటిలోకి జొరబడి పండ్లు ఆహార పదార్థాలు తీసుకుపోతున్నాయి. గుంపులు గుంపులుగా రావడం వల్ల ప్రజలు అవి ఏమి చేస్తాయో అని భయపడుతున్నాయి. ఇంటి మీద కోతులనుకుంటే రోడ్డుమీద కుక్కలు వెచ్చలవిడిగా తిరుగుతున్నాయి. రోడ్డుపై అడ్డంగా రావడంతో వాహనదారులు చాలా ఇబ్బంది పెడుతున్నారు. పాదచారులు రోడ్డుపై నడవాలంటే కుక్కలు ఎక్కడ గాయపరుస్తాయని భయపడుతూ ప్రయాణించవలసి వస్తుంది. అధికారులు ప్రజా ప్రతినిధులు పట్టించుకుని పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## సామాజిక సాధికార బస్సు యాత్ర కు తరలి వెళ్లిన కార్యకర్తలు





అత్తిలి. - నవంబర్ 18( ప్రభాత వార్త ): తణుకు లో నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర లో పాల్గొనేందుకు అత్తిలి మండలం నుండి పెద్దయెత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు . ఏ యమ్ సి చైర్మన్ భరణి ప్రసాద్ ఆధ్వర్యంలో మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అత్తిలి ఎంపిపి మక్కా సూర్యారావు,జిల్లా పరిషత్తు కోఆప్షన్ సభ్యులు మహ్మద్ హాభీబుద్దీన్, అత్తిలి ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్ ,మండల బిసి సెల్ అధ్యక్షులు రంభ సూరిబాబు , ఎస్సీ అధ్యక్షులు కోరుకొల్లు వెంకట్రావు ,సేవదళ అధ్యక్షులు కంకటాల సత్యనారాయణ , మహిళా విభాగం అధ్యక్షులు కాకర్ల విశాలాక్షి ,బూత్ కన్వీనర్ల అధ్యక్షులు గారపాటి నాగరాజు , పట్టణ అధ్యక్షులు పోలినాటి చంద్రరావు , పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు నూకపెయ్యి రామకృష్ణ ,మాజీ ఏయంసి ఛైర్మన్ కందుల సత్యనారాయణ , పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయిగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## శ్రీవారి నిత్యాన్నదానానికి లక్ష విరాళం



ద్వారకా తిరుమల ప్రభాతవార్త :పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్యన్నదానానికి దాతలు విరాళం అందజేశారు. దూబచర్ల గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ సత్యవతి దంపతులు పేరున రూ 1 లక్ష 1వెయ్యి 116 లు విరాళాన్ని శ్రీ ఒకడు మాత నిత్యాన్నదాన ట్రస్ట్ సిబ్బందికి అందజేశారు.వారికి అన్నదాన సూపర్డెంట్ రాజు చేసి బాండ్ పత్రాలను స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

## జగన్ సంక్షేమం తో టీడీపీ దోపిడీ బైట పడింది



అత్తిలి - నవంబర్ 18( ప్రభాత వార్త ):తణుకులో సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా నెక్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర మంత్రులు కారుమూరి నాగేశ్వర రావు, మేరుగు నాగార్జున, చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. మంత్రి కారుమూరి మాట్లాడుతూ గతంలో అధికారంలోకి వచ్చిన వాళ్ళు వాళ్ళ పార్టీ వాళ్లకు మాత్రమే మంచి చేసుకునేవారని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందిస్తున్న ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. జగన్ అందిస్తున్న పథకాలను చూసాక చంద్రబాబు ఎంత దోచుకు తిన్నారో ప్రజలు అర్థం చేసుకున్నారని చెప్పారు. జగన్ కు వ్యతిరేక ఓటు ఎక్కడా లేదని ,పేదరికాన్ని తరిమి కొట్టాలనేదే జగన్ లక్ష్యం అని అన్నారు. మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ పేదల ఆరోగ్యం, చదువుకి సీఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. కులాల స్థితిగతులు మెరుగు పడ్డాయి అంటే సీఎం జగన్ కారణం అని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి సీఎంగా జగన్ అవసరం అని చెప్పారు. ఎంత మంది కలసి వచ్చినా జగన్ ను ఎలా కాపాడుకోవాలి అనేది ప్రజలు ఆలోచిస్తున్నారని చెప్పారు. మరో మంత్రి చెల్లుబోయిన వేణు మాట్లాడుతూ సామాజిక సాధికారత అంటే చంద్రబాబు దృష్టిలో ఆయన కులాన్ని మాత్రమే ఉద్ధరించడం అని చెప్పారు. ఎస్సీలు, బీసీలను బానిసలుగా చూడాలనే భావజాలం చంద్రబాబుదని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాత కోరుకున్న విధంగా అన్ని రంగాల్లోనూ అన్ని కులాలకు ప్రాధాన్యత సీఎం జగన్ కల్పిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు దృష్టిలో బీసీలంటే ఓట్లు వేసేవాళ్ళు మాత్రమే అని అన్నారు. పవన్ కళ్యాణ్ రాగానే టిడిపిలో అచ్చెన్న నాయుడును పక్కకి తోసేశారని ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో బీసీలకే ప్రధానమైన మంత్రి పదవులు దక్కాయని అన్నారు. జగన్ వెంట జనం ఉన్నారని, అబద్ధపు చంద్రబాబును ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు .

## అత్తిలి లో భవిష్యత్ ష్యూరిటి కార్యక్రమం



.అత్తిలి - నవంబర్ 18( ప్రభాత వార్త ):అత్తిలి గ్రామంలో 4వ రోజుబాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలుగుదేశం -జనసేన ప్రభుత్వం వచ్చిన తర్వాత వారికి కలిగేటటువంటి ప్రయోజనాలను వివరించడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో మరింత మెరుగైనటువంటి పథకాలను ఇచ్చి చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ అభివృద్ధి , సంక్షేమాన్ని సమపాళ్లలో తీసుకువెళ్లి ప్రతి కుటుంబాన్ని పేదరికం నుంచి దూరం చేసే విధంగా రాబోయే ప్రభుత్వం ఉంటుందని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి నలుగున్నార సంవత్సరాల పరిపాలనలో చేసేటువంటి ప్రచారం నా బీసీలు నా ఎస్సీలు నా ఎస్టీలను చెప్పుకుంటూ వారిని మోసం చేసినటువంటి ప్రభుత్వం అని అన్నారు. ఈ రాష్ట్ర యువతను నాశనం చేస్తున్నందుకు సామాజిక బస్సు యాత్ర చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల పార్టీ అధ్యక్షులు అనాల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు పూతినీడి శ్రీనివాస్, మాజీ ఏ యమ్ సి చైర్మన్ లు పొలిశెట్టి చంటి, దాసం బాబ్జి, మండల తెలుగు యూవత అధ్యక్షులు పొలిశెట్టి చందు, మండల సెక్రటరీ ఆల్తి సత్యనారాయణ, బలుసు వెంకటేశ్వరరావు, నెల్లూరి సురేష్, కొరిపల్లి ప్రసాద్, కొత్తపల్లి శివ, చేకూరి రవి, కొత్తపల్లి శేషగిరి, అల్లూరి రఘురామకృష్ణం రాజు , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాలు రైతన్నలకు వరం

### - దేశి రెడ్డి రాఘవరెడ్డి



చాట్రాయి, నవంబర్ 18, ప్రభాతవార్త : దళారీల వలలో పడకుండా రైతన్నలకు ఆర్థికంగా అండగా ఉండేందుకే సహకార సంఘాలు ఏర్పాటు అయ్యాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవ రెడ్డి అన్నారు. 70వ సహకార సంఘ వారోత్సవాల సందర్భంగా చాట్రాయి మండలం నరసింహారావుపాలెం ప్రాథమిక సహకార సంఘంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేవలం రైతుల కోసమే సహకార సంఘాలు ఏర్పాటు చేశారని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే రైతులకు మేలు జరిగే అవకాశాలు ఉన్నాయని తక్కువ వడ్డీతో రుణాలు ఇచ్చేది సహకార సంఘాలే అని చెప్పారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చిన నాటి నుండి ప్రతి రైతుకు లక్షలాది రూపాయలు సహకార సంఘాల ద్వారా రుణం మంజూరయ్యే విధంగా మార్గం సుగమం చేశారని చెప్పారు. జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ అధికారి ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి అపరాధ వడ్డీలు బారిన పడకుండా ఉండాలని కోరారు. ప్రభుత్వం వడ్డీ రాయితీ ప్రకటించినప్పటికీ రైతులు సకాలంలో రుణం చెల్లించకుంటే వడ్డీ రాయితీకి అనర్హులు అవుతారని చెప్పారు. నరసింహారావు పాలెం సహకార సంఘం దినదిన అభివృద్ధి చెందుతోందని దీనికి రైతుల సహకారమే కారణమని చెప్పారు. సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే సౌకర్యాన్ని ప్రభుత్వం అందించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సుబ్బారెడ్డి మాట్లాడుతూ నరసింహారావుపాలెం సహకార సంఘంలో గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి విరివిగా ధాన్యాన్ని కొనుగోలు చేశారని అయితే సివిల్ సప్లై నుండి రావాల్సిన కమిషన్ 50 లక్షలు వరకు పెండింగ్ లో ఉందని సంఘానికి జమ అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సహకార విభాగ అధికారి ఎం మోహన్ బాబు, మండల విభాగాధికారి అబ్దుల్ సలీం, రాజమండ్రి సహకార శిక్షణ కేంద్రం అధికారి ఆర్ శ్రీనివాసరావు, చాట్రాయి బ్రాంచ్ మేనేజర్ ఎన్ ప్రసాద్, సూపర్వైజర్ జె. ప్రసాద్, సహకార సంఘ అధ్యక్షులు వెంకటరెడ్డి, పోలవరం సహకార సంఘ అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు, చిన్నంపేట సహకార సంఘం అధ్యక్షులు పరసా చెన్నారావు, చనుక్కుండ సహకార సంఘం అధ్యక్షులు మోరంపూడి నాగేశ్వరరావు, వివిధ సంఘాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బూత్ కమిటీ ల పనితీరుపై సమీక్ష

అత్తిలి - నవంబర్ 18( ప్రభాత వార్త):తణుకు పట్టణ బీజేపీ కార్యాలయంలో తణుకు అసెంబ్లీ బిజెపి నాయకుల సమావేశం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకట రెడ్డి అధ్యక్షతన జరిగింది, ముఖ్య అతిధిగా జిల్లా బిజెపి ఇంచార్జి యనిమిరెడ్డి మాల కొండయ్య పాల్గొని పోలింగ్ బూత్ కమీటీలపై కార్యకర్త లుతో సమీక్షించారు. శక్తి కేంద్రాలు ఇంచార్జిలు శ్రద్ధ తీసికొని త్వరగా కమిటీ వెయ్యాలని సూచించారు,జిల్లా అధ్యక్షులు నారిన్న తాతాజీ పార్టీ కార్యక్రమంలు ప్రతి బూత్ లో చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ నూతనముగా నియమించిన తణుకు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ గా అయినపూడి శ్రీదేవి ను,అసెంబ్లీ కో-కన్వీనర్ పోలిశెట్టి శ్రీకాంత్ ను శాలువల తో అభినందించినారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,తోట త్రిమూర్తులు ,పెనుమత్స సోమ సుందర సత్యనారాయణ రాజు, కొత్తపల్లి రామరాజు,మద్దిపాటి రాజశేఖర,మరియు తణుకు టౌను, తణుకు మండలం ఇరగవరం మండల అధ్యక్షులు పెదమల్లు అవినాష్ కాంత్, దాసరి వెంకట స్వామి,కాట్నం పరి పూర్ణం, పాల్గొన్నారు.

## జల జీవన్ మిషన్ సద్విని గురించి చేసుకోవాలి జీలుగుమిల్లి.సర్పంచ్ జగదాంబ



జీలుగుమిల్లి, నవంబర్-18, ప్రభాతవార్త: జల జీవన్ మిషన్ ద్వారా ప్రభుత్వ ఉచితంగా అందించే కుళాయిలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని జీలుగుమిల్లి సర్పంచ్ చిర్రి జగదాంబ అన్నారు. శనివారం జీలుగుమిల్లి లో ఆమె మాట్లాడుతూ గ్రామంలో 150 మంది జల మిషన్ లబ్ధిదారులను గుర్తించామని తెలిపారు. వీరికి పైపులు వేసేందుకు 800 మీటర్ల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా తాగునీరు సమస్యలు అధిగమించేందుకు జీలుగుమిల్లి, చిర్రివారి గూడెంలలో రెండు నీళ్ల ట్యాంకులను నిర్మించేందుకు ప్రతిపాదనలో ప్రభుత్వం పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, మరియు సభ్యులు మరియు మాజీ ఉప సర్పంచ్ బొంతు రవితేజ పాల్గొన్నారు.

## టిడిపి పాలనతో రాష్ట్ర భవిష్యత్ బాగుంటుంది: ఎమ్మెల్యే మంతెన రామరాజు

కాళ్ల నవంబర్ 18,(ప్రభాతవార్త) : రాష్ట్ర భవిష్యత్ బాగుండాలి... అన్నితరగతుల ప్రజలకు న్యాయం జరగాలి.. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే మంతెన రామ రాజు అన్నారు. మండలంలోని కోలనపల్లెలో బాబుతో నేను కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామరాజు మాట్లాడుతూ మహిళలకు డ్వాక్రా తీసుకొచ్చి వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేసిన ఏకైక పార్టీ టిడిపి అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే యువతకు ఏటా 36 వేలు అందిస్తామన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకుంటామన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పింఛను విధానాన్ని తీసుకువచ్చి అవ్వతాతలకు ఆర్థిక భరోసా కల్పించిన పార్టీ తెలుగుదేశం అన్నారు.

## నిడదవోలులో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ న్యాచురోపతి దినోత్సవం



నిడదవోలు నవంబర్ 18 (ప్రభాతవార్త): యోగ మిత్ర మండలి నిడదవోలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ న్యాచురోపతి డే (ప్రకృతి చికిత్స దినోత్సవం) ఈ సందర్భంగా ప్రముఖ యోగా గురువు డాక్టర్. సానెపు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సృష్టిలో 84 లక్షల జీవరాసులు ఉన్నాయని అన్ని ప్రకృతి ధర్మాన్ని పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉన్నాయని కానీ అందులో ఒక్క మానవజాతి మాత్రమే ప్రకృతికి విరుద్ధంగా జీవించడం వలన అనేక అనారోగ్య సమస్యలకు మరియు మానసిక రుగ్మతలకు గురవుతున్నారని తెలియజేశారు. మన పూర్వీకులు ఆచరించిన జీవన విధానము ఉత్తమమైనదని ప్రకృతి ధర్మాలు అయినా గాలి నీరు వాయువులను కలుషితం చేయడం వల్ల అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని ప్రకృతి ధర్మాలకు ఆరు సూత్రాలు పాటించాలని అదే 6;4;2;2;1;1. ఇందులో ప్రతి వ్యక్తి ప్రతిరోజు ఆరు గంటలు గాఢ నిద్ర అవసరమని రోజు నాలుగు లీటర్ల నీరు సేవించాలని, రోజుకు రెండుసార్లు మాత్రమే ఆహారం భుజించాలని, రోజు రెండుసార్లు మెడిటేషన్ చేసుకోవాలని ,వారానికి ఒకరోజు ఉపవాసం పాటించాలని, రోజులో ఒక గంట శారీరిక వ్యాయామం అవసరమని తెలియజేశారు. ఈ సందర్భంగా న్యాచురోపతి స్టేట్ కో కన్వీనర్ అయిన యోగా గురువు డాక్టర్. సానెపు వెంకట సుబ్బారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు కే. ఎన్. దుర్గారావు, దాపర్తి రాజేశ్వరరావు, మురళి, శ్రీనివాసరావు, కాళ్ల రాంబాబు, పేరాబత్తుల శ్రీనివాసరావు, రామలింగేశ్వరరావు చెరుకు శ్రీనివాసు, చంద్రకళ, పూసరపు సరోజిని, వాకర్స్ సభ్యులు, యోగ మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో విద్యార్థులకు పాటల పోటీలు



పెనుమంట్ర, నవంబర్-18, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు రోటరీ హాల్ నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పంచ గ్రామాల పాఠశాలల నుండి 35 మంది విద్యార్థులు దేశ భక్తి గీతాలు పాటల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో శ్రీ వేణుగోపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వివేకానంద పాఠశాల, విద్యార్థి స్కూల్, గురుకుల పాటశాల, బసంతి దేవి గర్ల్స్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మానవతా పెనుమంట్ర శాఖ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, కార్యదర్శి శ్రీనివాసుల మురళీకృష్ణ, సంగీతం మాస్టర్ జె .రాజకుమార్ మాస్టారు, చదువుల సుబ్రహ్మణ్యం మాస్టారు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుడిమెట్ల రామారెడ్డి గ్రంథాలయ అధికారి పిటి శివకుమార్, మానవత చైర్మన్ చిర్ల సూర్యనారాయణ రెడ్డి, చిర్ల నర్సింహారెడ్డి, మానవత కమిటీ సభ్యులు పడాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. 20 వ తేదీ ఉదయం నుండి పాటశాల విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ ప్రోగ్రాం నిర్వహిస్తామని అనంతరం పుర ప్రముఖులు మరియు మానవత రోటరీ సభ్యుల చే బహుమతి ప్రదానం ఉంటుంది అని గ్రంథాలయ వారోత్సవ కమిటీ అధ్యక్షులు చిర్ల శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

## రోడ్ల దుస్థితి పై టీడీపీ , జనసేన నిరసన



అత్తిలి - నవంబర్ 18( ప్రభాత వార్త ):తెలుగుదేశం-జనసేన పార్టీల ఆధ్వర్యంలో కే.సముద్రపు గట్టు గ్రామంలో తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ , జనసేన పార్టీ ఇంచార్జ్ విడివాడ రామచంద్ర రావు ఆధ్వర్యంలోఅద్వానంగా ఉన్న రోడ్ల దుస్థితిపై నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం-జనసేన కలయిక తర్వాత మొట్టమొదటి ఉమ్మడి కార్యాచరణలో భాగంగా రాష్ట్రం వ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు అధ్వానమైనటువంటి రోడ్ల పై నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల అభివృద్ధిలో పూర్తిగా నిర్లక్ష్యం వహించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రోడ్లు పూర్తిగా నిర్వీర్యం ఐనటువంటి పరిస్థితి ఉందన్నారు. కే.స్ గట్టు ,అత్తిలి గ్రామం రోడ్డు కు సంబంధించి స్థానిక మంత్రి కారుమూరు స్వగ్రామంకు చెందిన రోడ్డు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వేసినట్లు తెలిపారు. సామాజిక బస్సు యాత్ర పేరుతో వాళ్ళు చేస్తున్న బస్సు యాత్ర వాళ్లు వేసిన రోడ్లమీద చేయట్లేదని అన్నారు. అత్తిలిలో కూడా బస్సు యాత్ర చేస్తే బాగుంటుందని తెలియజేశారు. రోడ్లన్నీ అద్వాన స్థితిలో ఉండి మోటార్ సైకిల్ గాని, కార్లు గాని,) ఆటోలు కానీ, బస్సులు గాని, లారీలు తదితర వాహనాలన్నీ దెబ్బతిని వారి మీద అధిక భారం పడుతోందని అన్నారు. రోడ్లు ను తక్షణమే పునరుద్దించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సొంత నియోజకవర్గంలో సొంత గ్రామంలో రోడ్లు పూర్తిగా నిర్మాణం చేసుకోకపోవడం మన దురదృష్టం అని అన్నారు. జనసేన ఇంచార్జ్ విడివాడ రామచంద్రరావు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు చేసినటువంటి అభివృద్ధి తప్పితే జగన్మోహన్ రెడ్డి వచ్చాక చేసిన అభివృద్ధి ఏమీ లేదని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి ఆకాల వర్షాలు వస్తున్నా వాటి గురించి స్పందించిన దాఖలాలు ఎక్కడా లేవని అన్నారు. రోడ్లో పరిస్థితి చూస్తే రోడ్లు ఎక్కడికక్కడ అద్వానియంగా ఉన్నాయని అన్నారు. మంత్రి కారుమూరి పర్యటన పేరుతో ఈ రోడ్లపై అనేకసార్లు తిరుగుతూ కనీసం ఈ రోడ్ల దుస్థితి చూసి రోడ్డుపై ఒక తట్ట కంకర కూడా వేసినటువంటి పరిస్థితి లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల. టిడిపి అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకట కృష్ణ, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, తణుకు మండల పార్టీ అధ్యక్షులు పితాని మోహన్ రావు, అత్తిలి మాజీ ఏ యమ్ సి చైర్మన్లు దాసం బాబ్జి, పోలిశెట్టి చంటి, నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి రెడ్డి శివ రామ కృష్ణ, నరసాపురం పార్లమెంట్ ఎస్ సి సెల్ అధ్యక్షులు చుక్క సాయి బాబ, అత్తిలి పట్టణ పార్టీ అధ్యక్షులు పూతినీడి శ్రీనివాస్, గుమ్మంపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు నంబూరి చంద్రరాజు, కె. ఎస్ గట్టు గ్రామ పార్టీ అధ్యక్షులు గూడాల కాంతారావు, మెంతు రాజకుమార్,బుద్దాల వెంకటేశ్వరరావు, అత్తిలి మండల తెలుగు యువత అధ్యక్షులు పోలిశెట్టి చందు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బట్టవిల్లి నాగరాజు, జనసేన పార్టీ తణుకు పట్టణ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్ , తణుకు మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల వేణు, ఇరగవరం మండల పార్టీ అధ్యక్షులు ఆకెటి కాశీ, కట్నం విశాలి, తెలగరెడ్డి లక్ష్మీ, తులసి, తామరపు చిన్న మరియు టిడిపి జనసేన పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి



చాట్రాయి, నవంబర్ 18, ప్రభాతవార్త : చాట్రాయి జిల్లా పరిషత్ హై స్కూల్లో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి దాతలు అందజేశారు. చాట్రాయి గ్రామానికి చెందిన కీర్తిశేషులు మందపాటి కాంతారెడ్డి, నాగ రత్నమ్మ ల జ్ఞాపకార్థం వారి మనవళ్ళు మనవరాళ్ళు పదో తరగతిలో గత ఏడాది ఒకటి రెండు మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేశారు. ప్రథమ బహుమతిగా 3000 ఇవ్వగా, ద్వితీయ తృతీయ సాధించిన విద్యార్థులకు 2000 చొప్పున నగదు అందజేశారు. అదేవిధంగా ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు అత్యధిక హాజరు పొందిన విద్యార్థులకు 500 రూపాయలు చొప్పున నగదు అందజేశారు. చాట్రాయి ప్రైమరీ పాఠశాలలో ఒకటో తరగతి నుండి 5వ తరగతి వరకు బడి మానకుండా పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు 500 రూపాయలు చొప్పున నగదు అందజేయడంతో పాటు విద్యార్థులకు పుస్తకాలు, పెన్ను పెన్సిల్లు ఇతర సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు సిహెచ్ అనిత, ఎం అరుణ, గోలి సత్యనారాయణ రెడ్డి చల్లా కిషోర్ రెడ్డి, ఎం పూర్ణచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి కుటుంబీకులు మందపాటి సుధారాణి, ప్రదీప్,కిరణ్ హనుమంత్ రెడ్డి, పుచ్చకాయలు చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలి బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి



జీలుగుమిల్లి, నవంబర్-18, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు హిందూ ధర్మం పట్ల ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ అన్నారు. శనివారం ఆయన ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం మండలం కండ్రిక గూడెం నుండి భద్రాచలం కు కార్తీక మాసం సందర్భంగా పాదయాత్ర చేస్తున్న కార్యక్రమాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ హిందూ ధర్మం చాలా గొప్పదని అన్నారు. హిందూ ధర్మం, సంస్కృతిని సంప్రదాయాలను అందరూ అలవర్చుకోవాలని అన్నారు. హిందూ ధర్మంతోనే దేశాన్ని కాపాడుకోగలమని అన్నారు. మన ఆధ్యాత్మిక చింతన పిల్లలు కూడా అవలంబించేలా కృషి చేయాలని అన్నారు. కండ్రికగూడెం పరిసర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భద్రాచలం శ్రీరాముని దర్శనానికి వెళ్లడం శుభపరిణామం అని అన్నారు. పాదయాత్రలో భాగంగా కుక్కునూరు మండలం అమరవరంకు సోమవారం చేరుకున్న భక్తులకు అన్న సమారాధన ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రసాద్ తెలిపారు. సాయంకాలానికి జీలుగుమిల్లికి చేరిన ఈ పాదయాత్ర భక్తులకు మండల భారతీయ జనతా పార్టీ అధ్యఅప్పారావు, కొండపల్లి ప్రసాద్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ రామకృష్ణ, సీతారామాంజనేయులు, బెజ్జంకి సత్యనారాయణ, ఆకుల అప్పారావు, రేపాక గోపాలం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీలకు అన్యాయం చేసినందుకు నిరసనగా బిజెపి పాదయాత్ర నిరసన



ఆగిరిపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త : నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ పేరిట ఎస్సీలకు ప్రయోజనం చేకూరుస్తూ అమలు చేస్తున్న 26 కేంద్ర ప్రభుత్వ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దుచేసి ఎస్సీలకు తీరని అన్యాయం చేసినందుకు నిరసనగా శనివారం నూజివీడు అసెంబ్లీ నియోజక వర్గ భారతీయ జనతా పార్టీ నూజివీడులో నిరసన కార్యక్రమం చేపట్టింది. కార్ల స్టాండ్ వద్ద గల వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంతం నుండి పాదయాత్రగా బయలుదేరి శాసనసభ్యులు మేకావెంకట ప్రతాప్ అప్పారావు నివాసానికి వెళ్లి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయకపోతే భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాబోయే రోజుల్లో చేసే నిరసన కార్యక్రమాలకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వస్తుందని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ జి ఆర్ కే రంగారావు జిల్లా ఉపాధ్యక్షులు ఆముదాల ఇస్సాకు నూజివీడు ముసునూరు ఆగిరిపల్లి మండల అధ్యక్షులు జి శ్రీనివాస కుమార్ అప్పారావు అనగాని రాంబాబు కొవ్వలి బాబురావు జిల్లా ఓబీసీ కార్యవర్గ సభ్యులు అంబటి మల్లేశ్వరరావు ఆగిరిపల్లి మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు మగదాడి వెంకటేశ్వరరావు నూజివీడు రూరల్ మండలం ఎస్టీ అధ్యక్షులు మీడియా కన్వీనర్ శంకర్ నాయకులు పాల్గొన్నారు.

## మద్దిలో కార్తీక మాస సప్తాహ మహోత్సవాలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయంలో కార్తీక మాసోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శనివారం సప్తాహ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ అర్చకులు నిత్యార్చన, తోమాల సేవ, గోపూజ, నిత్య హోమ బలిహరణలునిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. లక్కవరం మద్ది ఆంజనేయ భజన సమాజం, కొయ్యలగూడెం రామాంజనేయ భజన సమాజం, వేల్పూరు శ్రీమహాలక్ష్మి భజన సమాజం, జాజులపూడి శ్రీరామభక్త భజన సమాజం, కొయ్యలగూడెం రామాంజనేయ భజన సమాజం వారిచే నితంతరం నామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ మంత్రి కోటగిరి విద్యాధరరావు, పొన్నాల రవిచందర్, పొన్నాల వెంకట్రావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం



నిత్య హోమ బలిహరణలు, నీరాజన మంత్ర పుష్పాలు, చతుర్వేద అధ్యాయనం, ప్రసాద వితరణ జరిగాయి. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఆదివారం ఉదయం 8.45 సువర్చలా హనుమద్ కళ్యాణం, ఇతర పూజా కార్యక్రమాలు జరుగుతాయన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## ఎమ్మెల్యే ఎలీజాకు ఆహ్వానం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఏలూరులో ఈ నెల 24న జరగనున్న ఏపీయుడబ్ల్యుజే ఏలూరు జిల్లా ప్రథమ మహాసభకు చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజాను జంగారెడ్డిగూడెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శనివారం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.

## రోడ్లపై గుంతలు పూడ్చి రోడ్లు వేయండి మహా ప్రభో...
### టిడిపి జనసేన పాదయాత్ర....

ఉండి. నవంబర్18. ప్రభాతవార్త : ఉండి నియోజకవర్గంలో రోడ్లపై పెద్ద పెద్ద గుంతలు పడి ప్రమాదాలకు నిలయాలుగా మారాయని ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే మంతెన రామరాజు జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తిగ నాగరాజు ఆవేదన వ్యక్తం చేశారు. అద్వాన రోడ్ల దుస్థితికి నిరసనగా సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం నుండి చిన్న వంతెన పెద వంతెన మీదుగా వాంద్రం రోడ్డు వరకు తెదేపా జనసేన పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పాదయాత్ర నిర్వహించారు. ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇవేమి రోడ్లు ఇవేమి రోడ్లు అని పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా రామరాజు నాగరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోనూ నియోజకవర్గంలోనూ రోడ్లు ప్రమాదాల కు నిలయాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రోడ్డు చూసిన గుంతలతో దర్శనమిస్తుందని పేర్కొన్నారు. గుంతల పడిన రోడ్లపై ప్రజలు వాహనదారులు ప్రయాణం చేయాలంటేనే ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని రాకపోకలు సాగించవలసిన దుస్థితి ఏర్పడిందన ఆవేదన వ్యక్తం చేశారు. తరచూ ప్రమాదాలు జరిగి వాహనదారులు ప్రజలు ప్రాణాలను సైతం పోగొట్టుకోవాల్సిన పరిస్థితి ఉందని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర



ప్రభుత్వం రోడ్లపై ఏర్పడిన గొంతులు పూడ్చి రోడ్లు వేయాలని ప్రజల వాహనదారులు ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టిడిపి జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కరీం మేరక నాగరాజు, జుత్తిగ శ్రీనివాసు, కాగిత సత్యనారాయణ, మోపిదేవి శ్రీనివాసు, సందాక నాగరాజు, గంధం బుజ్జి, ముదునూరి కృష్ణంరాజు, బలరామకృష్ణ యాదవ్, సాయి లచ్చిరాజు, కట్ట రాంబాబు, ఇదింకి బుజ్జి, జనసేన పార్టీ నాయకులు గంధం తాతాజీ , వేణుగోపాలరావు, గవర అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న బాలికకు ఆర్థిక సాయం



బుట్టాయగూడెం, నవంబరు 18, ప్రభాతవార్త : పోలవరం నియోజకవర్గం వేలేరుపాడు మండలం కోయమాధవరం గ్రామానికి చెందిన పల్లా శ్యామల అనే అమ్మాయి తీవ్ర అనారోగ్యం, డయాలసిస్‌తో బాధపడుతుంది. శనివారం బుట్టాయగూడెం మండలం దుద్దుకూరులో ఎమ్మెల్యే బాలరాజు క్యాంపు కార్యాలయంలో ఆ బాలికతో పాటు ఆమె కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బాలరాజును కలిసి ఆమె ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యేను వివరించారు. దీంతో ఎమ్మెల్యే బాలరాజు ఆమె వైద్యానికి ఆర్థిక సాయం అందించారు. మెరుగైన వైద్యం చేయించడానికి ఏలూరు డీఎం అండ్ హెచ్‌వోతో ఫోన్‌లో మాట్లాడి, ఆమెకు పూర్తి స్థాయిలో వైద్యం చేయాలని కోరారు.

## లక్కవరంలో గ్రంథాలయ వారోత్సవాలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని లక్కవరం శాఖ గ్రంథాలయంలో శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయాల ఉపయోగాలపై వక్తృత్వం పోటీలు ఇశ్రీనర్వహించారు. ఉపాధ్యాయులు గోలి వెంకటేశ్వరరావు, పాతూరి ప్రసాద్ పర్యవేక్షించారని గ్రంథ పాలకుడు ఎం.రియాజ్ తెలిపారు. విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ డీఎఫ్‌వోగా వెంకటసుబ్బయ్య

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం సబ్ డీఎఫ్‌వోగా ఎ.వెంకటసుబ్బయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. టీటీడీ రేంజ్ అధికారిగా చేస్తూ పదోన్నతిపై జంగారెడ్డిగూడెం సబ్ డీఎఫ్‌వోగా నియమితులయ్యారు. జంగారెడ్డిగూడెం అటవీ రేంజ్ అధికారిణి కడలి శ్రీవాణి పదోన్నతిపై బదిలీ అయ్యారు. పదోన్నతి పొందిన శ్రీవాణి రంపచోడవరం సబ్ డీఎఫ్‌వోగా నియమితులయ్యారు. ఈమె స్థానంలో అమరవరం రేంజ్ అధికారి పి.శ్రీనివాసరావు నియమితులయ్యారు.

## హిందూ సాంప్రదాయాలను పాటించాలి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : హిందూ సాంప్రదాయాలు, దేవాలయాల పరిరక్షణ, ఆచార వ్యవహారాలను ప్రతీ హిందువు పాటించాలని శ్రీభువనేశ్వరి పీఠం పీఠాధిపతులు శ్రీకమలానంద భారతీ స్వామి తమ అనుగ్రహభాషణతో ఉపదేశించారు. సమరసతా సేవా ఫౌండేషన్, ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం సబ్ డివిజన్ హిందూ సమ్మేళనం శనివారం జంగారెడ్డిగూడెంలోని మానవత హాలులో జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ఏలూరు జిల్లా సహ కన్వీనర్ తిప్పాభట్ల వెంకటరామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సభలో పరిసర గ్రామాల్లో ఉన్న అయ్యప్ప దీక్షాదారులు, అమ్మవారి దీక్షదారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కొన్ని దేవాలయాల ధర్మకర్తలను,



భజన గురువును కూడా సత్కరించారు. ఈ సమ్మేళనంలో జిల్లా ధర్మ ప్రచారక్ భూపతి, మండల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం శాఖ గ్రంథాలయంలో వక్తృత్త పోటీలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం శాఖ గ్రంథాలయంలో శనివారం 56వ జాతీయ గ్రంతాలయ వారోత్సవాల్లో భాగంగా వక్తృత్వ పోటీలు జరిగాయి. పోటీలను తెలుగు భాషా ప్రాముఖ్యతపై నిర్వహించామని గ్రంథాలయాధికారి పులి దుర్గారావు తెలిపారు. సీఎం.రాజు, సంఘ సేవకులు ఎండి.ఉమర్ ఆలీ, వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలకు సోమవారం జరిగే ముగింపు సభలో మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేయనున్నామని గ్రంథాలయాధికారి దుర్గారావు తెలిపారు.



## కళాశాలలో కంప్యూటర్లు ప్రారంభం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు ఇంటర్నెట్ సదుపాయంతో కూడిన ఐదు కంప్యూటర్లను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.ప్రసాద్‌బాబు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా రిటైర్డ్ గ్రంథాలయాధికారి గద్దె సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకల అమలు చట్టాలగురించి అవగాహన వుండాలి :డీపీవో మల్లిఖార్జునరావు

భీమవరం నవంబరు 18 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు, పంచాయతీ చట్టాలు పై ప్రతి ఉద్యోగి అవగాహన కలిగి ప్రజలకు మంచి సేవలు అందించాలని జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావుతెలిపారు. శనివారం స్థానిక విష్ణు కాలేజీలో పంచాయతీ సంస్థల బలోపేతంపై జిల్లాలోని డివిజనల్ పంచాయతీ అధికారులు, ఈవో పియార్డిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ను జిల్లా పంచాయతి అధికారి నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ చట్టాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, అమలు, విధానాలు ,ఇబ్బందులుపై క్షుణ్ణంగా సిబ్బందికి జిల్లా పంచాయతీ శాఖ అధికారి వివరించారు. గ్రామపంచాయతీ స్వరూపాలు స్వభావాలు గ్రామపంచాయతీ సమావేశాలు, తదితర అంశాలను ఆయన వివరించారు. గ్రామాలలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు పంచాయతీ ఆదాయ మార్గాలు కూడా వెతకాలన్నారు. గ్రామ పంచాయతీ స్వంత ఆదాయాన్ని మరింత పెంచుకోవాలన్నారు. ఆర్థిక, సామాజిక, విద్యాపరమైన జీవనోపాధి, జనాభా సమతుల్యత, అన్న



అంశాలపై ఈనెల నవంబరు 27 నుండి డిసెంబరు 10 వరకు జిల్లాలో కులగణన కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నరసాపురం ఇంచార్జి డివిజనల్ పంచాయతీ అధికారి యుయస్ యస్ శ్రీనివాస్, భీమవరం డివినల్ పంచాయతీ అధికారి సి హెచ్ బాలాజీ వెంకట రమణ,ఈవో పియార్డిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జిల్లా పంచాయతీ, డివిజన్ పంచాయతీ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## కళాత్మక విలక్షణ దర్శకుడు శాంతారాం

భీమవరం నవంబర్ 18 ప్రభాతవార్త : కళాత్మక,వ్యాపారదృక్పథాలనుమేవించిన విలక్షణ దర్శకునిగా శాంతారాం రాజారాం వణకుద్రే పేరుగాంచారని ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి మల్లుల సీతారామ ప్రసాద్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, పట్టణ కళాకారుల సంఘం అధ్వర్యంలో చిత్ర నిర్మాత, దర్శకుడు, నటుడు శాంతారాం జయంతికార్యక్రమాన్నినిర్వహించారు. సీతారాం ప్రసాద్ మాట్లాడుతూ డా కోట్నీస్ కీ అమర్ కహానీ, అమర్ భూపాలి,దో ఆంఖె బారహ్ హాథ్, నవరంగ్, దునియా నా మానే, పింజ్రా వంటి చిత్రాలతో అందరికిపరిచితుడని అన్నారు. ప్రజా నాట్య మండలి సభ్యులు ఎస్ కే చాన్ పాషా, కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ నటుడిగా చిత్ర రంగప్రవేశం చేసిన శాంతారాం మూకీ, టాకీలు అన్నీ కలిపి 25 చిత్రాల్లో నటించారని, 90 సినిమాలు నిర్మించారని, వీటిలో 55 సినిమాలకు స్వయంగా



ఆయనే దర్శకత్వం కూడా వహించారని అన్నారు. శాంతారామ అనే పేరుతో తన ఆత్మకథను వ్రాసుకున్నారని, చిత్రపరిశ్రమకు ఆయన చేసిన సేవలను గుర్తిస్తూ 1985లో కేంద్ర ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారంను బహూకరించిందని అన్నారు. కార్యక్రమంలో ఉండపల్లి రమేష్ నాయుడు, సుంకర చందు, గంటా సుందర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రామభక్తులకు జనసేన నాయకులు స్వాగతం



జీలుగుమిల్లి, నవంబర్–19, ప్రభాతవార్త: బుట్టాయిగూడెం మండలం కంద్రికగూడెం నుంచి భద్రాచలం రాములవారి ఆలయానికి కాలినడకన పాదయాత్రగా వెళుతున్న శ్రీరామ భక్తులకు జీలుగుమిల్లిలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, పోలవరం నియోజకవర్గం ఇంచార్జి చిర్రి బాలరాజు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిర్రి బాలరాజు మాట్లాడుతూ పాదయాత్ర వల్ల సమైక్యత భావం, ఆధ్యాత్మిక భావం పెంపొందుతుందని అన్నారు. పాదయాత్ర భక్తులకు మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు చెయ్యడం జరిగింది. ఇందుకు గురుస్వామి రామాంజనేయులు, తెలగారాపు బాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పవిత్ర కార్యానికి చేసిన సహాయం ఎంతో గొప్పదని, పవన్ కళ్యాణ్ సీఎం, చిర్రి బాలరాజు ఎమ్మెల్యే అయ్యేవరకు జట్టు, గెడ్డం తీయ్యానని శ్రీరామ ప్రభువులకు మొక్కుకున్నానని కొమ్ముగూడెం చెందిన పవన్ కళ్యాణ్ వీరాభిమాని తెలగారపు బాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూపా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంతో నిరాశ్రయులైన కుటుంబానికి అండగా నిలిచిన తపన ఫౌండేషన్

ముదినేపల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త : ముదినేపల్లి మండలం అన్నవరం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరిల్లు దగ్ధమై కట్టుబట్టలతో నిరాశ్రయులైన ఈడే నాంచారమ్మ కుటుంబానికి తపన ఫౌండేషన్ అండగా నిలిచింది. అగ్ని ప్రమాదం విషయం తెలిసి తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి స్పందించారు. శనివారం సాయంత్రం నాంచారమ్మ కుటుంబ సభ్యులను ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ పరామర్శించారు. తపన ఫౌండేషన్ తరపున పంపించిన బియ్యం బస్తా, కిరాణా సరుకులు, వంట పాత్రలు అనంత శ్రీరామ్ చేతుల మీదుగా నాంచారమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శులు కోటప్రోలు కృష్ణ, నగరపాటి



సత్యనారాయణ, మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి, కే నాగరాజు, రెడ్డి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారాముల కళ్యాణం చూతము రారండి...

భీమవరం నవంబర్ 18 ప్రభాతవార్త : శ్రీసీతారాముల కళ్యాణం చూతము రారండి అంటూ వైభవోపేతంగా సంప్రదాయ బద్ధంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. హిందూ ధర్మ ప్రచార వారోత్సవాల్లో నిర్వహిస్తున్న భద్రాద్రి రామయ్య రథయాత్రలో భాగంగా జెపి రోడ్డులోని పద్మావతీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టువస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అందించారు. భద్రాచలం ఆలయ ఈవో అనుపోజుల రమాదేవి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు స్వాగతం పలికి శేషావస్త్రాన్ని కప్పారు. ఆలయ ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, ఆలయ ఈవో రుద్రరాజు



గంగాశ్రీదేవీ, చైర్మన్ మంతెన రామ్ కుమార్ వర్మ, పాలకవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు, లక్ష్మీపతి రాజు ,శ్రీనివాసరాజు ,స్వామి, సాయిబాబు, నాయకులు మానేపల్లి నాగన్న బాబు, రేవూరి గోగురాజు, కొప్పర్తి వీర రాఘవులు, ఏఎస్ రాజు, తిరుమాని ధనుంజయ, కోళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

పెనుమంట్ర, నవంబర్–18, ప్రభాతవార్త: మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవానికి అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు మరియు సొసైటీ చైర్మన్ లు రైతులు పాల్గొనడం జరిగింది. ఆలమూరులో మరియు సోమరాజు ఇల్లెందలపరులో రైతుల దగ్గర 13.39 ఎం టి ఎస్ ధాన్యం కూడా కొనుగోలు చేయడం జరిగిందని మండల ఇన్చార్జి తహసిల్దార్ యేలియమ్మ, వ్యవసాయ అధికారి అడబాల జోశ్యుల తెలిపారు.



## ఇసుక సమస్య పరిష్కరించి కార్మికుల ఉపాధి కాపాడాలి : భవన నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్

ప్రభాతవార్త–ఏలూరు : ఇసుక సమస్య పరిష్కరించి కార్మికులు ఉపాధి కాపాడాలని ఏలూరు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారపల్లి రమనారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం ఏలూరు సిఐటియు కార్యాలయంలో చిరా అప్పారావు అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశంలో రమణారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు అమలు జరపకుండా ఇచ్చిన 1214 మెమో రద్దు చేసి ప్రభుత్వం దారి మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులను సంక్షేమ బోర్డుకి జమ చేసి నిర్మాణ కార్మికులు పెండింగ్ బకాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. సంక్షేమ బోర్డు చట్టాలు అమలు కోసం ఈ నెల 27 28 తేదీలలో



విజయవాడలో జరిగే ధర్మాల భవన నిర్మాణ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని సమావేశం తీర్మానం చేసింది. ఈ సమావేశంలో రెడ్డి లక్ష్మణరావు, పరస రాజేష్, కటికలు సురేష్, పి.గోపి, కే.నవీను తదితరులు మాట్లాడారు.

## ఆశ వర్కర్ల నోడల్ అధికారి, హెచ్ వి తీరుపై వినత పత్రం

పెనుమంట్ర, నవంబర్–18, ప్రభాతవార్త: 26 రకాల పనులు చేస్తున్న ఆశా వర్కర్లను మా పనులు కూడా చేయాలి లేకపోతే మీ సంగతి చూస్తాం అని బెదిరిస్తున్న ఆశా వర్కర్ల నోడల్ ఆఫీసర్ పీహెచ్‌ఎన్ ఉమాదేవి, హెచ్ వి అనంతలక్ష్మిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సెకండ్ మెడికల్ ఆఫీసర్ డా. మల్లికకు వినతిపత్రం సమర్పించారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో మార్టేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ మల్లికకు వినతిపత్రం సమర్పించిన అనంతరం సిఐటియు మండల నాయకులు కే సుబ్బరాజు మాట్లాడుతూ సదరు అధికారులు గ్రామాల్లో గర్భిణీలను సందర్శించకుండా ఆశాలే ఆ పనులు చేయాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఏఎన్ఎం, ఆశాలను బాధ్యులుగా చేస్తూ వర్కర్లతో మాట్లాడకుండా బాధ్యత మీరే తీసుకోవాలని అలా చేయకపోతే సబ్ సెంటర్లకు రాకుండా ఫీల్డ్ రిజిస్టర్లు ఆసుపత్రికి పట్టుకు రండి అని వేధిస్తున్నారని అన్నారు. నెల రోజులు చేసిన వర్క్ రిపోర్ట్ ఎంటర్ చేయమని ఆశాలను బెదిరిస్తున్నారని వాపోయారు. అతి ప్రమాదకర స్థితిలో ఉన్న రోగుల విషయంలో పీహెచ్‌ఎన్ , హెచ్.వీలు కలవడానికి రావడం లేదని వ్యక్తం చేశారు .బాలింతల సంరక్షణ సందర్శన కు పిహెచ్సి నుండి సంబంధిత అధికారులు ఎవరూ రావడం లేదని ఆ పని కూడా ఆశా వర్కర్లనే చేయమంటున్నారని తెలిపారు. ప్రజలకు సరైన వైద్య సౌకర్యాలు అందించని ఆసుపత్రి అధికారులు ఉమాదేవి అనంతలక్ష్మి పై శాఖాపరమైన చర్యలు తీసుకుని విచారణ జరిపించాలని, ఆశా వర్కర్లపై వేధింపులు ఆపాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు , సిఐటియు జిల్లా నాయకుడు ఎస్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## రబీలో సాగునీటికి కొరత లేకుండా పటిష్ట

### - చర్యలు చేపట్టండి : జడ్పీ ఛైర్మన్ పద్మశ్రీ
### - ఏలూరులో జరిగిన జడ్పీ సమావేశంలో పాల్గొన్న ఉమ్మడి
### - జిల్లాల కలెక్టర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు

ప్రభాతవార్త–ఏలూరు : రబీ సీజన్లో సాగునీటికి ఎటువంటి కొరతా లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశపు హాలులో శనివారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగింది. విద్యా, వైద్యం, వ్యవసాయం ఇరిగేషన్, గృహనిర్మాణం, ఆర్ అండ్ బి, తదితర శాఖలలో పనుల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ రబీలో ప్రతీ ఎకరాకు సాగునీరు అందించేందుకు అధికారులు పటిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలని, ఎక్కడా సాగునీటి కొరత రాకుండా చూడాలన్నారు. శివారు భూములకు సైతం పూర్తిస్థాయిలో సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, ఎగువ ప్రాంతాలలో సాగునీటిని మోటార్లతో అనధికారికంగా వినియోగించకుండా చూడాలన్నారు. కాల్వలు, డ్రైన్లతో పూడికతీసి, తూడు, గుర్రపుడెక్క తొలగించాలన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణ ప్రగతిని మరింత వేగవంతం చేయాలన్నారు. నాడు–నేడు కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న పనులు, అదేవిధంగా అంగన్వాడీ భవనాల నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు ఆర్‌అండ్ బి శాఖ ద్వారా మంజూరు చేసిన రహదారి నిర్మాణ, మరమత్తు పనులు వెంటనే ప్రారంభించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేలా వైద్యాధికారులు పర్యవేక్షించాలన్నారు. బొర్రంపాలెంలో పేదల ఇళ్ల నిర్మాణం కోసం కేటాయించిన స్థలం అనుకూలంగా లేదని అందుకు ప్రత్యామ్నాయ స్థలాలు మంజూరు చేయాలనీ, జగనన్న కాలనీలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కల్పించాలని టి.నర్సాపురం జెడ్పిటిసి కోరగా చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి జిల్లా పరిషత్ ద్వారానే జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ కు రెట్టింపు నిధులు మంజూరు చేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని, ఈ విషయాన్నీ



ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఆంధ్రా కాలువ డీసిల్టింగ్ చేయడం ద్వారా చింతలపూడి మెట్ట ప్రాంతంలో మరిన్ని ఎకరాలకు సాగునీరు అందించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఆంధ్రా కాలువ డీసిల్టింగ్ ను ఉపాధి హామీ పథకంలో చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయం ఆదేశాల మేరకు ఈనెల 14వ తేదీన ఏలూరులో జిల్లా ఇంచార్జి మంత్రివర్యుల అధ్యక్షతన జిల్లా సాగునీటి సలహా మండలి, వ్యవసాయ సలహా మండలి ఉమ్మడి సమావేశం నిర్వహించి రబీలో సాగునీటి నిర్వహణకు అధికారులకు ఆదేశాలు జరీ చేయడం జరిగిందన్నారు. కాల్వలు, డ్రైన్లతో పూడికతీసి, షట్టర్ల మరమ్మత్తులు, తూడు, గుర్రపుడెక్క తొలగించాలని, శివారు భూములకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ పిఆర్–126 వరి వంగడాలు అధిక దిగుబడి సాధిస్తున్నప్పటికీ, మన ప్రాంతంలో వాటి వినియోగం లేకపోవడం, కేవలం ఇతర ప్రాంతాలకు ఎగుమతి కావడం, నూకల శాతం ఎక్కువగా ఉండడంతో రైతులు అదే పంటను వేసి, ఉత్పత్తి పెరిగి రేటు తగ్గితే మార్కెటింగ్ సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న దృష్ట్యా రైతులకు ఈ సమస్యలపై వ్యవసాయశాఖాధికారులు అవగాహన కలిగించాలని సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బాయి చౌదరి మాట్లాడుతూ పూర్తిగా పాడైన 42 రహదారి నిర్మాణ పనులు రహదారులు, భవనాల శాఖ మంజూరయ్యాయని వాటికి టెండర్ల ప్రక్రియ పూర్తి అయ్యిందని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. శాసనమండలి సభ్యులు షేక్ సాబ్జి, ఉంగుటూరు శాసనసభ్యులు ఉప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు), జిల్లా పరిషత్ సీఈఓ సుబ్బారావు, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాల వివిధ శాఖల అధికారులు, జెడ్పిటీసిలు, ఎంపిపిలు, ప్రభృతులు పాల్గొన్నారు.

# పోషక ఉసిరి రుచులు

కార్తీకమాసం వచ్చిందంటే.. ఉసిరి పంట కాలనికి రెడ్‌కార్పెట్ పరిచేస్తాం కదా! ఈ సారి కూడా వగరు ఉసిరి కాస్త తీపి, మరికాస్త ఘాటు, ఇంకాస్త కమ్మదనం కలిపేసి భిన్నమైన వంటకాలు చేసేద్దాం..



## ఉసిరికాయ నువ్వుల పచ్చడి....

**కావాల్సినవి :** ఉసిరికాయలు-500గ్రా, పచ్చిమిర్చి-150గ్రా, నువ్వులు-50 గ్రా, జీలకర్ర-చెంచా, ఆవాలు-చెంచా, ఉప్పు-100గ్రా, పసుపు-తగినంత, మెంతులు-పావుచెంచా, వెల్లుల్లి పాయ-ఒకటి, ఇంగువ-పావుచెంచా, నూనె-200గ్రా.

**తయారీ :** ఉసిరికాయల్ని శుభ్రం చేసి తడిలేకుండా తుడుచుకోవాలి. జీలకర్ర, మెంతులు, ఆవాలు, నువ్వులని పొడిగా వేయించుకుని చల్లారాక మిక్సీలో మెత్తగా పొడికొట్టుకోవాలి. పచ్చిమర్చి, వెల్లుల్లిపాయరెబ్బల్ని విడి, విడిగా మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి. వెడల్పాటి పాన్‌లో నూనెపోసి.. వేడెక్కాక ఉసిరికాయల్ని వేసి చిన్నమంట మీద ఎక్కడా పచ్చిలేకుండా మగ్గించుకుని పక్కన పెట్టుకవోవాలి. అదే నూనెలో ముందుగా చేసి పెట్టుకున్న నువ్వుల పొడి, పచ్చిమిర్చి పేస్ట్, వెల్లుల్లి పేస్ట్, ఇంగువ ఉప్పు వేసుకుని నూనెలో మగ్గించుకోవాలి. గరిటెతో కలుపుతూ ఉంటే కాసేపటికి నూనెలో వేవుతూ ఉండాలి. అప్పుడు వేయించి పెట్టుకున్న ఉసిరికాయల్ని కూడా వేసి మరో పదినిమిషాలన్నా మగ్గించుకుంటే పచ్చడి సిద్ధం. ఇది నెలరోజులు నిల్వ ఉంటుంది. ఫ్రిజ్‌లో పెడితే మూడునెలల వరకూ ఉంటుంది.

## సాల్ట్ క్యాండీలు ..

**కావాల్సినవి :** ఉసిరికాయలు-అరకేజీ, పంచదార-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత

**తయారీ :** ఉసిరి కాయల్నికడిగి శుభ్రం చేసి, తడిలేకుండా తుడిచి జిప్‌లాక్ కవర్‌లో ఉంచి డీప్ ఫ్రీజ్‌లో పెట్టిలి. ఒక రోజు



తర్వాత వీటిని తీస్తే పెద్ద శ్రమ లేకుండా చాకుతో క్యాండీలకు కావాల్సిన విధంగా ముక్కలు చేసుకోవచ్చు. ఇప్పుడా ఆమ్మాల ముక్కలపై మనకి కావాల్సిన పరిమాణం లో ఉప్పు వేసుకోవాలి. ఉప్పు మరీ ఎక్కువగా ఉన్నా తినలేం. కాబట్టి కాస్త తగ్గించి వేసుకుంటే మేలు. ఆపై పంచదారని కూడా వేసుకుని బాగా కలపాలి. మరుసటిరోజుకి ఈ ముక్కలు బాగా ఊరుతాయి. ఆ తర్వాత నాలుగు రోజులు ఎండలో ఉంచితే సాల్ట్ క్యాండీస్ సిద్ధమవుతాయి. ఈ ముక్కలో ఉసిరి పులిహోర చేసుకోవచ్చు. దధ్యోజనంలో వేసుకున్నా రుచిగా ఉంటాయి.

## మురబ్బా

ఉసిరికాయల్ని కడిగి శుభ్రం చేసి వాటికి ఫోర్క్‌తో గాట్లు పెట్టాలి. స్టౌ వెలిగించి ఒక పాత్రలో నీళ్ల తీసుకుని ఉసిరి కాయల్ని ఉడికించి, నీళ్ల వార్చుకుని పక్కన పెట్టు కోవాలి. ఇప్పుడు పాన్‌లో మూడుకప్పుల నీళ్ల తీసుకుని పంచదార వేసికరిగించు కోవాలి. ఇందులోనే ఉసిరికాయల్ని కూడా వేసి మెత్తగా అయ్యేలా అరగంటపాటు ఉడికించుకోవాలి. పాకాన్ని రెండు రోజులు పాటు ఉంచితే ఉసిరికాయలు బాగా ఊరతాయి. ఆ తర్వాత పాకం నుంచి ఉసిరికాయల్ని వేరుచేసి మరోసారి పొయ్యిమీద పాకాన్ని పెట్టి అప్పుడు యాలకులపొడి, కుంకుమపువ్వు కూడా వేసి తీగపాకం రానివ్వాలి. తిరిగి ఉసిరికాయల్ని కలిపితే మురబ్బా సిద్ధం. ఇవి ఏడాది పాటు నిల్వ ఉంటాయి.



## ఉసిరి కారం

**కావాల్సినవి :** ఉసిరికాయలు-మూడు, ఉల్లిపాయ-ఒకటి (చిన్నది), వెల్లుల్లి రెబ్బలు-మూడు, నూనె-మూడు చెంచాలు, కారం-రెండు చెంచాలు, ఉప్పు తగినంత, తాలింపు కోసం, ఆవాలు- పావుచెంచా, జీలకర్ర పావుచెంచా, కరివేపాకు- ఒక రెబ్బ.

**తయారీ :** ఉసిరికాయల్ని శుభ్రం చేసుకోవాలి. తర్వాత వాటిని ముక్కలు చేసి గింజలు తీసేసి ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లితో కలిపి మిక్సీ పట్టుకోవాలి. స్టౌపై పాన్‌పెట్టి మూడు చెంచాల నూనె పోసి వేడెక్కాక జీలకర్ర, ఆవాలు, కరివేపాకు వేసి తాలింపు వేసుకోవాలి. ఇందులో రుబ్బిపెట్టుకున్న ఉసిరిముద్దను వేసుకుని పచ్చివాసన పోయేవరకూ వేయించు కోవాలి. ఆ తర్వాత కారం, ఉప్పు వేసికాసేపు ఉడకనివ్వాలి, మరి కాసేపటికి నూనె వేరవుతుంది. అప్పుడు దింపేయాలి ఇది టిఫిన్లలోకి, అన్నంలోకి కూడా బాగుంటుంది. ❑



# ఆమె పాటకు 'నోట్ల వర్షం'

**పాటలు అందరూ పాడతారు. కానీ తమ గాన మాధుర్యంతో శ్రోతలను మరో లోకంలోకి తీసుకెళ్లేవారు అరుదుగా ఉంటారు. గుజరాతీ జానపద గాయని ఊర్వశి రాదాదియా ఇదే కోవకు చెందుతారు. ఆమె సంగీత విభావరి ఎక్కడ జరిగినా సరే..**

అక్కడ ప్రేక్షకులు చప్పట్లతో కాదు.. కరెన్సీ నోట్లతో ఆమె గాత్రానికి నీరాజనాలు పడుతు ంటారు. ఇటీవల ఏర్పాటుచేసిన ఓ సంగీత ప్రదర్శనలోనూ ఇదే పునరావృతమైంది. కచ్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా హార్మోనియం వాయిస్తూ గీతాలాపన చేసిన ఊర్వశి గాత్ర మాధుర్యానికి ముగ్ధులైన సంగీత ప్రీయులు.. ఆమెపై నోట్ల వర్షం కురిపించారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో మరోసారి ఆమె సంగీత ప్రతిభ విశ్వవ్యాప్తమైంది. ఓ జానపద గాయనిగా దేశవ్యాప్తంగానే కాదు.. ప్రపంచవ్యాప్తంగానూ ప్రదర్శనలిస్తూ కోట్లాది మంది అభిమానాన్ని చూరగొన్న ఈ ట్యాలెంటెడ్ సింగర్ గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసు కుందాం. గుజరాత్‌లో పుట్టిన ఊర్శశి అహ్మదా బాద్‌లో పెరిగింది. మధురమైన గాత్రం ఆమెకు పుట్టుకతోనే వచ్చింది. ఇంట్లో తన తల్లిదండ్రులు పాడే గర్బా పాటలు. పెళ్లి పాటల్ని వింటూ పెరిగిన ఆమె. తానూ వాళ్లను అనుకరిస్తూ చిన్న చిన్న పాటలు హమ్ చేస్తూ పాడేది. అవి విని ఇంట్లో వాళ్ల ఆమె ప్రతిభను ప్రశంసించే వారు. మరోవైపు స్కూల్లోనూ ప్రత్యేక సందర్భాల్లో స్టేజీపై పాటలు పాడేది. పాటల పోటీల్లో పాల్గొన్న ప్రతిసారీ బహుమతులు గెలుచు కునేది ఊర్వశి. అలి తన సొంత ట్యాలెంట్, అందరి ప్రోత్సాహంతో ఆరేళ్ల వయసు నుంచే సంగీతంపై దృష్టి పెట్టిం దామె.

**పోలీసు కావాలనుకొని.....** సంగీతంపై ఆసక్తి ఉన్నా.. భవిష్యత్తులో పోలీస్ ఆఫీసర్ కావాలని కలలు కంది ఊర్వశి. అయితే కుటుంబ పరిస్థితులు సహకరించకపోవడంతో మనసు మార్చుకున్న ఆమె. ఆపై సంగీతాన్నే తన కెరీర్‌గా ఎంచుకుంది. అయినా ఈ రంగంలో నిలదొక్కుకునే క్రమంలో పలు సవాళ్లను ఎదుర్కొన్నానంటోందామె. ప్రతి ఒక్కరిలోనూ ఏదో ఒక ప్రతిభ దాగుంటుంది. అప్పుడే మనమేంటో నిరూపించుకోగలుగుతాం. సంగీతంపై మక్కువతో మూడేళ్ల వయసులోనే శాస్త్రీయ సం గీతంపై దృష్టి పెట్టాను. ఎక్కడా శిక్షణ తీసుకో లేదు. సొంతం గానే ఎన్నో మెలకువలు నేర్చుకున్నా. చిన్నవయసులోనే అవకాశాల కోసం ప్రయత్నించడం మొదలుపెట్టా. ఈ క్రమంలో పలు సవాళ్లూ ఎదురయ్యాయి. అయినా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాను. మొదట్లో ఎక్కువగా గర్బా ప్రోగ్రామ్స్ చేసేదాన్ని. ఆపై క్రమంగా స్టేజీ షోలు ఇవ్వడం, భజన కార్యక్రమాలు నిర్వహించడం ప్రారంభించా.. అంటోన్న



ఊర్వశి.. మన ప్రతిభే ఎప్పటికైనా మనల్ని ప్రత్యేకంగా నిలబెడుతుందం టోంది. ఇటీవలే భారత్‌లో జరిగిన జి20 సదస్సులోనూ సంగీత ప్రదర్శన చేసి.. ప్రముఖుల మన్ననలందుకున్నారీ ఫోక్ సింగర్. ఇందులో భాగంగా..గాలా డిన్నర్ పార్టీలో ఏర్పాటుచేసిన పాటల కచేరీలో పాల్గొని తన గాన మాధుర్యంతో దేశాధినేతల్ని ఓలలాడించారామె. ఈ క్రమంలో రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ నుంచి ప్రశంసలు అందుకోవడం మర్చిపోలేని అనుభూతి అంటున్నారీ జానపద గాయని.

**ఎక్కడికెళ్లినా 'నోట్ల' వర్షమే !......** వీనుల విందు చేసే పాటలతో, గాత్రంతో కట్టిపడేసే ఊర్వశి సంగీత ప్రదర్శన ఎక్కడ జరిగినా సరే.. లక్షలాది మంది ప్రేక్షకులు అక్కడ హాజరు కావాల్సిందే భాష రాకపోయినా. ఆమె మధురమైన గాత్రానికి ప్రేక్షకులు మైమరచి పోతారంటే అతిశయోక్తి కాదు. ఇక ఇటు పాటను ఆస్వాదిస్తూనే అటు ఆమె సంగీత ప్రతిభపై నోట్ల వర్షం కురిపిస్తూ మరీ ఆమె ట్యాలెంట్‌ని ప్రశంసిస్తుంటారు. సంగీత ప్రియులు ఇప్పటికే పలు ప్రదర్శనల్లో ఆమెపై లక్షల కొద్దీ కరెన్సీ వర్షం కురిపించిన ప్రేక్షకులు.. ఇటీవలే మరో ప్రదర్శనలోనూ దీన్నే పునరావృతం చేశారు. కచ్‌లో గోశాల పనుల కోసం నిధుల సేకరణలో భాగంగా ఏర్పాటుచేసిన సంగీత కచేరీలో.. ఆమె గాత్రానిక నోట్ల వర్షంతో నీరాజనాలు పట్టారు. ఇలా అభిమానులు తనపై కునిపించిన ప్రేమాభిమానాలకు మురిసిపోయిన ఈ గుజరాతీ సింగర్.. 'మనీ రెయిన్' అంటూ ఈ మీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నా, దీంతో ఇవి వైరల్‌గా మారాయి. ఇలా తన గాత్ర ప్రతిభతో బోలెడన్ని పేరుప్రఖ్యాతులు సంపాదించుకున్న ఊర్వశి. వివిధ సమాజ సేవా కార్యక్రమాల కోసం కూడా పలు ప్రదర్శన నిర్వహిస్తూ తన మంచి మనసును చాటుకుంటు న్నారు. ❑

# ఇంట్లోనే చేద్దాం ఫేస్‌వాష్..

బయటి కెళ్లొస్తే చాలు. ముఖంపై దుమ్మూధూళీ చేరి చర్మం నిర్జీవంగా మారు తుంది. ఈ సమస్యకు పరిష్కారంగా ఇంట్లో లభించే వాటితనే ప్రయత్నిం చొచ్చు. అదెలాగంటే..

**పాలు :** రెండు చెంచాల పాలను తీసుకుని అందులో ముంచిన దూదితో ముఖానికి రాయాలి. ఆపై 10 నిమిషాలు ఆగి గోరు మెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేస్తే పాలల్లో ఉండే లాక్టిక్ యాసిడ్ క్లెన్సర్‌గా పనిచేసి చర్మాన్ని మృదువుగా మారుస్తుంది.



**టొమాటో:** ఫ్రిజ్‌లో నుంచి తీసిన టొమాటోను సగానికి కోసి చక్కెరలో ముంచి మోముపై స్క్రబ్ చేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడగాలి. తేనెలోని యాంటీఆక్సిడెంట్లు ముఖంపై మొటిమలు రాకుండా చేసి మోమును కాంతిమంతంగా చేస్తాయి.

**బంగాళాదుంప:** దీని రసాన్ని ముఖం, మెడ భాగాల్లో వలయాకారంలో రాస్తూ రుద్దాలి. ఆరేందవరకు.. ఓ 10 నిమిషాలు వదిలేయాలి. తర్వాత శు భ్రం చేయాలి. బంగాళాదుంపలో ఉండే ఐరన్, విటమిన్ సిలు నల్ల మచ్చలు గీతలు లేకుండా చేసి చర్మం ప్రకాశ వంతంగా మెరిసేందుకు సాయపడ తాయి. ❑

# ఐబ్రోస్‌కు జాగ్రత్తలు..

- ఐబ్రోస్ చేయించుకునేముందు గాజుగుడ్డను వేడినీటిలో ముంచి బ్రోమీద ప్రెస్ చేయండి.
- ఐబ్రోస్ చేయించుకునేముందు అక్కడ వాష్ చేసుకోండి.
- ఐబ్రోస్ చేసేటపుడు దూదిలో ఒకచిన్న ఐస్‌ముక్క వుంచి అద్దండి.
- ఐబ్రోస్ చేయించుకునేముందు ఆ ప్రదేశంలో కొద్ది కోల్డ్‌క్రీమ్ పూయండి.
- ఐబ్రోస్ పెన్సిల్ వాడడం మానివేయండి. పై జాగ్రత్తలు పాటిస్తే ఐబ్రోస్ చేయించకునేముందు నొప్పి ఉండదు. ❑



# దేవుడిపై విశ్వాసం



'యెహోవా తన ప్రజలకు బలము ననుగ్రహించును, యెహోవా తన ప్రజలకు సమాధానము కలుగజేసి వారి నాశీర్వదించును' (కీర్తన 29:11). మన బలం, శక్తి, ప్రభావం మన దేవుడైన యేసుక్రీస్తే. చాలామంది తమ తెలివితేటలు, శారీరక దృఢత్వం, ఆస్తులు, అంతస్తులే బలమని భావిస్తారు. వాటిని ఆధారం చేసుకుని గర్విస్తుంటారు. అయితే ప్రభువును వెంబడించేవారికి మాత్రం దేవుడే మన బలం. ఆయనతో మనం సహవాసం కలిగి జీవిస్తే, మనల్ని ఆశీర్వదించి, సమాధానం ఇస్తాడు. అంతేకాదు, మన జీవితాన్ని నడిపే నావికుడిగా, నాయకుడిగా ఉంటాడు. విచిత్రం ఏమంటే నేటి క్రైస్తవుల్లో అనేకులు దేవుడిపై ఆధారపడి జీవించకుండా, అద్భుతాలు చేసే సేవకులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఎవరు ఎంత పాపులర్ పాస్టర్ అయితే వారివద్దకు పరుగులు తీస్తున్నారు. స్వస్థత, ఉజ్జీవ కూడికలు అంటే ప్రజలు తండోపతండాలుగా వెళ్తున్నారు. కానీ సంఘాల్లో ప్రార్థనాకూడికలకు వచ్చేది తక్కువే. దేవుడిపై ఆధారపడేలా, ఆయన పరిశుద్ధతలో నిలిచేలా, అన్నింటికంటే ముఖ్యంగా రక్షణ, మారు మనసు అనే విషయాలను ఎవరు బోధించినా ఆ బోధలు సత్యమైనవి, ఆ సేవకులు నిజమైన దేవుడి సేవకులు. ప్రభువు అద్భుతాలు చేశాడు, కానీ పరలోకరాజ్యం, మారమనసు, నరకం వీటిగురించే అధికంగా బోధించాడు. మనం ఏం చేసినా, ఏది చెప్పినా అంతిమంగా మన గురి ప్రజల్ని విశ్వాసంలోకి నడిపించాలి. అంతేకాదు, దేవుడిపై ఆధారపడి, ఆయన చిత్తానుసారంగా జీవించే విధానాన్ని అలవర్చుకునే విధంగా ఉండాలి. ఈవిధంగా చేసేందుకు దేవుడు మనకు సాయం చేయునుగాక..

అంతర్వాణి

- పి.వాణిపుష్ప

# అందమైన పూరెక్కల గౌన్లు ..



గులాబీలు, తామరలు, అందాలు.. దుస్తులపై ఒదిగిపోయి.. కనికట్టు చేస్తుంటే వాటి మాటున అమ్మాయి అందం రెట్టింపు అవుతోంది కదూ! ముదురు, లేత వర్ణాల్లోని పూరేకలు సిల్కు, కాటన్ వస్త్రశ్రేణికి తగ్గట్లుగా ఒదిగిపోతూ గౌనులకు కొత్త అందాలని తీసుకురావడం ట్రెండుగా మారింది. డ్రెస్సులకి పూల అందాలు తోడైన తీరిది..













# సీజన్‌కు తగ్గట్టుగా..

సీజన్‌తోపాటు చర్మసంరక్షణలో మార్పులు చేసుకోవడం చాలా అవసరం. వాతావరణంలో మార్పులు చర్మం మీద ప్రభావం చూపుతాయి. ఈ సీజన్‌లో అందాన్ని కాపాడుకునేందుకు ఏం చేయాలంటే..



ఒక టీస్పూన్ చొప్పున కాఫీ పొడి, కొబ్బరినూనె, సగం టీస్పూన్ బియ్యప్పిండి తీసుకొని ఫేస్‌ప్యాక్ తయారుచేసుకోవాలి. ఈ ప్యాక్‌ను ముఖం, మెడ చుట్టూ వేళ్లతో మర్దనా చేసినట్లు రాసుకోవాలి. పది నిమిషాల తరువాత వేడినీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ మృతకణాలను తొలగించి, చర్మానికి తాజాదనాన్ని, బిగుతుగుణాన్ని ఇస్తుంది. కొబ్బరినూనెలోని ఫ్యాటీ ఆమ్లాలు చర్మానికి తేమను అందిస్తాయి. కాఫీపొడిలోని యాంటీ ఆక్సిడెంట్లు యవ్వనంగా ఉంచుతాయి. బియ్యపిండి చర్మానికి గట్టిదనాన్ని ఇస్తుంది. వారం రోజులు ఇలా చేస్తే చర్మం కాంతిమంతంగా మారు తుంది. ❑

# పాలు విరిగాయా.. పారేయొద్దు !

కొన్ని కారణాల వల్ల పాలు విరిగి పోతుంటాయి. వీటితో ప్రతి సారీ పనీర్ లాంటిదే కాకుండా ఇతర వంటకాలనూ ప్రయత్నించొచ్చు.

**రస్ మలై...** విరిగిన పాలను వడకట్టి ఓ సారి నీటితో కడగాలి. ఆ తర్వాత చిల్లుల గరిటెలో వేసి పావుగంట ఉంచాలి. అందులోని నీళ్లన్నీ పోతాయి. ఇప్పుడీ పాల మిశ్రమంలో చెంచా మొక్కజొన్న పిండి వేసి బాగా కలపాలి. ఎంత బాగా కలిపితే రస్‌మలై ఉండలు అంత బాగా వస్తాయి. పొయ్యి వెలిగించి కడాయి పెట్టి కప్పు చక్కెరకు నాలుగు కప్పుల నీళ్ల పోసి మరిగించాలి. అది కరిగి చిక్కగా మారే వరకు కలుపుతూ ఉండాలి. ఈ పాకంలో ఉండలను వేసి పదిహేను నిమిషాలు మరిగించాలి. దాంతో ఉండల పరిమాణం రెండింతలవుతుంది.



**రస్‌మలై జ్యూస్ కోసం...** పాన్‌లో అర లీటరు చిక్కటి పాలు పోసి వేడి చేయాలి. పావు కప్పు పాలలో ఒకట్రెండు కుంకుమపువ్వు రేకలు వేసి పక్కన పెట్టాలి. పాలు మరిగే సమయంలో చక్కెర, నానబెట్టుకున్న కుంకుమ పువ్వు రేకలు వేసి కలపాలి. చిన్న మంటపై ఓ పదినిమిషాలు మరిగించి కలుపుతూనే ఉండాలి. పాలను ఓ పదినిమిషాలు మరిగించి కలుపుతూనే ఉండాలి. పాలను ఓ 20-25 నిమిషాలు మరిగించాక బాగా చిక్కగా మారతాయి. ఇందులో యాలకుల పొడి, పిస్తాలను వేసుకోవాలి. ఇప్పుడు చక్కెర పాకంలోని రస్‌మలై బాల్స్ తీసి చేత్తో అదిమి ఈ మరిగించిన చిక్కటి పాలతో వేయాలి. ఈ పాలు కాస్త గోరువెచ్చగా ఉండాలి. ఈ మిశ్రమాన్ని అయిదారు గంటలు ఫ్రిజ్‌లో పెట్టాలి. కలాకండ్ మూడు కప్పుల విరిగిన పాలను సన్నని నూలు వస్త్రంలో పోసి చెనాను తీసి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి మీద పాన్ పెట్టి రెండు కప్పుల తాజా పాలను కాచాలి. దీంట్లో చెనాను వేసి బాగా కలపాలి. ఇవి కాస్త చిక్కగా అయ్యాక నెయ్యి, చక్కెర, యాలకుల పొడి వేసి బాగా కలపాలి. బాగా దగ్గర పడిన తర్వాత ఒక ప్లేట్ తీసుకుని నెయ్యి రాసి దాని మీద సమానంగా పరవాలి. చల్లారిన తర్వాత నచ్చిన ఆకృతిలో కట్ చేసుకుని బాదం/కాజుతో గార్నిష్ చేసుకుంటే సరి. చూశారుగా.. ఈ సారి పాలు విరిగితే ఈ రెండు స్వీట్లు ప్రయత్నించి చూడండి. ❑

# పిల్లలతో నమిలించండి..

ఒక్కోసారి పిల్లలు సరిగా పళ్లు తోమరు. ఇంకొన్నిసార్లు దంతాల సందుల్లో ఆహార పదార్థాలు ఇరుక్కుపోతుంటాయి. వీటివల్ల దుర్వాసన సమస్యలొస్తాయి. అలాంటప్పుడు మౌత్‌ఫ్రెష్‌నర్లు వాడకుండా. ఈ పండ్లూ, పదార్థాలను నమిలించండి. సమస్య దూరమవుతుంది. పళ్లూ మిలమిలా మెరుస్తాయి.



**యాపిల్:** సాయంత్రం పూట ఆకలి వేసినప్పుడు బజ్జీలో, బిస్కెట్లో.. తినే బదులు ఒక యాపిల్‌ని తినమని చెప్పండి. దీంట్లోని మాలిక్ యాసిడ్ పళ్లని శుభ్రం చేస్తుంది. నోటిని తాజాగా ఉంచుతుంది.

**స్ట్రాబెర్రీ, పైనాపిల్:** ఈ పండ్లలో ఉండే బ్రొమిలీన్, విటమిన్ సిలు వాసనని దూరం చేస్తాయి.

**చీజ్, పనీర్:** వీటిల్లోని క్యాల్షియం, ఫాస్ఫరస్‌లు నోటిలో లాలాజలం ఉత్పత్తి కావడానికి సహ కరిస్తాయి. ఫలితంగా బ్యాక్టీరియా తొలగి పోతుంది. దుర్వాసనా ఉండదు.

**బాదం:** ఇందులోని ప్రత్యేకమైన ప్రొటీన్లూ, కొవ్వులు.. చిగుళ్లూ దంతాల ఆరోగ్యాన్ని కాపాడతాయి.

**పెరుగు:** తాజా పెరుగులో బాదం పలుకులూ, కొన్ని స్ట్రాబెర్రీలు కలిపి తినిపించండి. ఇందులోని యాసిడ్లూ, పోషకాలూ పళ్లను శుభ్రం చేస్తాయి. తాజాదనాన్నీ అందిస్తాయి.

**నీళ్లు:** పిల్లలేం తిన్నా.. నీళ్ల తాగడం మరిచిపోనివ్వొద్దు. ఎందుకంటే నీరు నోటిలోని యాసిడ్ ఉత్పత్తులను నియంత్రణలో ఉంచుతుంది. ❑

# ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ ఎవరికో?

## ఇప్పటి వరకూ 8 మందికి దక్కిన అవార్డు




**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** వరల్డ్ కప్ టోర్నీలో ఉత్తమ ఆటగాడిని ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు తో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) సత్కరిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ 2023 వరల్డ్ కప్ టోర్నీలో హీరో ఎవరనేది ఆసక్తికరంగా తయారయింది. ఈ ఎడిషన్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఏ ఆటగాడికి దక్కుతుందో అనేదానిపై ప్రస్తుతం సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ టోర్నీలో భారత్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇప్పటికే 711 పరుగులు బాదిటాప్‌లో ఉన్నాడు. ఈ క్రమంలో వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యధిక పరుగులు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ 550 పరుగులు చేసి నిలకడగా జట్టుకు అదిరే ఆరంభాలు అందిస్తున్నాడు. వీరితో పాటు, పేస్ బౌలర్ షమీ ఇప్పటికే 23 వికెట్లు తీసి అగ్ర స్థానంలో ఉన్నాడు. ఈ లిస్ట్‌లో ఆస్ట్రేలియా స్పిన్నర్ 22 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. అంతేకాకుండా భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా కూడా నిలకడగా రాణిస్తూ 18 వికెట్లు పడగొట్టాడు. ఈ నేపథ్యంలో ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో తొలిసారిగా 1975లో వన్డే ప్రపంచ కప్ టోర్నమెంట్‌ను ప్రారంభించింది. అయితే తొలి నాలుగు ఎడిషన్లకు భిన్నంగా 1992 ప్రపంచ కప్ స్టార్ట్ అయింది. ఈ ఎడిషన్ నుంచే టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన ప్లేయర్‌ను క్రికెట్ కౌన్సిల్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డుతో సత్కరిస్తోంది. అప్పటి నుండి వరుసగా 8 ఎడిషన్లలో ఈ అవార్డును ఆయా ఆటగాళ్లకు ప్రదానం చేసింది. అయితే ఎనిమిదిలో భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్ల ప్లేయర్లు రెండేసి సార్లు ఈ అవార్డులు పొందగా, శ్రీలంక, దక్షిణాఫ్రికా ఆగటాళ్లు ఒక్కోసారి చొప్పన ఈ అవార్డును దక్కించుకున్నారు. 1992లో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ మార్టిన్ క్రోవ్ ప్రపంచ కప్ హిస్టరీలో తొలి మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. ఆ టోర్నీలో మార్టిన్ 9 మ్యాచ్‌ల్లో 456 పరుగులు చేశాడు. కానీ ఈ ఎడిషన్‌లో కివీస్ సెమీస్‌లోనే నిష్క్రమించింది. అలాగే 1992 మ్యాచ్‌లో శ్రీలంక దిగ్గజ క్రికెటర్ సనత్ జయసూర్య ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఈ ఎడిషన్‌లో అతడు 221 పరుగుతో సహా 7 వికెట్లు పడగొట్టాడు. ఈ టోర్నీలో శ్రీలంక విజేతగా కూడా నిలిచింది. ఇక 1999లో జరిగిని వర్డ్ కప్ టోర్నీలో దక్షిణాఫ్రికా మాజీ ప్లేయర్ లాన్స్ క్లూస్‌నర్ ఆల్ రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టాడు. బ్యాట్‌తో 281 పరుగులు చేఇన క్లూస్‌నర్ 17 వికెట్లు నేలకూల్చి ఈ టోర్నీలో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును సొంతం చేసుకున్నాడు. కాగా 2003 సంవత్సరంలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెందూల్కర్ వరల్డ్ కప్‌లో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్న తొలి భారత్ జట్టు ప్లేయర్‌గా నిలిచాడు. సచిన్ ఏకంగా ఈ టోర్నీలో 673 పరుగులు బాది రికార్డు నెలకొల్పాడు. ఈ రికార్డును దాదాపు 20 ఏళ్ల తర్వాత ప్రస్తుత 2023 ప్రపంచ కప్ టోర్నీలో విరాట్ కోహ్లీ బద్దలుగొట్టాడు. 2007లో ఆస్ట్రేలియా బౌలర్ గ్లెన్ మెక్‌గ్రాత్ ప్రపంచ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. ఇతను టోర్నీలో 26 వికెట్లు పడగొట్టి ఈ అవార్డును అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. అప్పటి వరకూ ఈ అవార్డును బ్యాటర్ లేదా ఆల్ రౌండర్‌లు దక్కించుకున్నారు. అలాగే 2011లో భారత్ రెండో సారి వరల్డ్ కప్‌ను సొంతం చేసుకున్న వేళ భారత్ జట్టు ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును అందుకున్నాడు. 2011లో భారత్ విశ్వ విజేతగా నిలవడంలో యువరాజ్ పాత్ర కీలకమైంది. ఈ టోర్నీలో యువరజ్ 362 పరుగులు, 15 వికెట్లు తీసి ఆల్ రౌండ్ ప్రదర్శనతో మెరిశాడు. 2015లో ఆస్ట్రేలియా పేస్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఆ ఎడిషన్‌లో 22 వికెట్లు తీస ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు. అయితే వరల్డ్ కప్ హిస్టరీలో ఈ అవార్డును అందుకున్న రెండో బౌలర్ స్టార్క్ అయితే రెండు సార్లు కూడా ఈ అవార్డు ఆసీస్ బౌలర్లకే దక్కింది. అలాగే 2019లో జరిగిన ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్స్‌ను ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు వరించింది. ఈ టోర్నీలో కేన్ 578 పరుగులు చేశాడు.

# వరల్డ్ కప్ హై ఓల్టేజ్ మ్యాచ్ అంపైర్ల ఎంపిక

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌కు అంపైర్లను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఎంపిక చేసింది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కు సంబంధించి సమ్మిట్ క్లాస్‌కు ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ (ఇంగ్లండ్), రిచర్డ్ కెటిల్ బరో (ఇంగ్లండ్)లను ప్రకటించింది. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన సెమీ ఫైనల్‌కు ఇద్దరు ఆన్ ఫీల్డ్ అంపైర్లలో ఇల్లింగ్ వర్త్ ఒకరు, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన సెమీ ఫైనల్‌లో కెటిల్ బరో అంపైర్గా వ్యవహరించారు. ఫైనల్‌కు జోయెల్ విల్సన్ (వెస్టిండీస్), క్రిస్టోఫర్ గఫానీ (న్యూజిలాండ్) థర్డ్, ఫోర్త్ అంపైర్లుగా ఉంటారు. విల్సన్, గఫానీలు భారత్ వర్సెస్ న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వర్సెస్ దక్షిణాఫ్రికా సెమీ ఫైనల్స్‌కు థర్డ్ అంపైర్లుగా ఉన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా ఫైనల్ మ్యాచ్

## లేజర్ లైట్ షో, బాలీవుడ్ సింగర్స్ పెర్ఫార్మెన్స్

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** వన్డే వరల్డ్ కప్ టోర్నీకి ఆతిధ్య భారత్ ఫైనల్‌ను అట్టహాసంగా, ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించాలని నిర్ణయించింది. 2023 వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం, ముగింపు వేడుకలను గ్రాండ్‌గా చేయనుంది. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో ఆదివారం ఈ టైటిల్ మ్యాచ్‌లో జరగనుంది. ఈ మేరకు బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బీసీసీఐ) వీటికి సంబంధించిన వివరాలను శనివారం అధికారికంగా ప్రకటించింది. ఎప్పుడెప్పుడుఏయేకార్యక్రమాలు ఉంటాయో అనేది షెడ్యూల్‌ను విడుదల చేసింది. మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఫైనల్ మ్యాచ్ జరగనున్నట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. వరల్డ్‌కప్‌తుది మ్యాచ్ ప్రారంభమయ్యే 2 గంటలకు ముందు మధ్యాహ్నం 1.35 గంటల నుండి 1.50 గంటల మధ్య వాయుసే విన్యా సాలు జరగనున్నాయి. భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏవియేషన్ బృందం ఆధ్వర్యంలో ఈ వాయుసేన విన్యాసాలు నిర్వహిస్తుంది. అలాగే తొలుత డ్రింక్స్ బ్రేక్ ఏర్పాటు చేసింది. గుజరాత్‌కు చెందిన ప్లేబ్యాక్ సింగర్ ఆదిత్య గాధ్వీ పెర్ఫార్మెన్స్ ఉండనుంది. పలు గుజరాతీ సినిమాల్లో పనిచేసిన విశేష అనుభం ఆదిత్య గాధ్వీకి ఉంది. పలు భాషల్లో సైతం అవలీలగా పాటు పాడిన నైపుణ్యం ఉంది. అలాగే ఇన్నింగ్స్ బ్రేక్ సమయంలో తొలి ఇన్నింగ్స్ తర్వాత బ్రేక్ సమయంలో అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమం ఉండనుంది. ఈ కార్యక్రమంలో పాపులర్ సింగర్స్ ప్రీతమ్ చక్రబొర్తి, జొనితా గాంధీ, నకాశ్ అజీజ్, అమిత్ మిశ్రా, అక్సా సింగ్, తుషార్ జోషి ప్రదర్శన ఏర్పాటు ఉంటుంది. ఇక సెకండ్ డ్రింక్స్ బ్రేక్ టైమ్‌కు సంబంధించి రెండో ఇన్నింగ్స్ విరామ సమయంలో లేజర్ లైట్ షో ఉండనుందని భారత్ క్రికెట్ బోర్డు పేర్కొంది. మరోపక్క ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఫ్యాన్స్ ఇప్పటికే భారీసంఖ్యలో అహ్మదాబాద్ చేరుకుంటున్నారు. ఈ మెగా ఫైనల్ మ్యాచ్‌ను వీక్షించేందుకు దేశంతో పాటు, ప్రపంచ వ్యాప్తంగా పలువురు ప్రముఖులు, విఐపీలు వస్తుండటంతో అందుకు తగినట్లుగా రవాణా సౌకర్యాలకు సంబంధిత కేంద్ర ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లు చేశాయి.

# బిగ్ స్క్రీన్లపై టైటిల్ పోరు

## వరల్డ్ కప్‌తో ఓటర్లకు గాలం

**హైదరాబాద్, నవంబరు 18, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న వేళ రాజకీయ నేతలు ఓటర్లను ఆకర్షించేందుకు వచ్చిన ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. ఈ క్రమంలోనే ప్రస్తుతం వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌తో ఓటర్లకు గాలం వేసేందుకు వివిధ పార్టీల నేతలు సిద్ధమయ్యారు. ముఖ్యంగా యువను ఊపేస్తున్న వరల్డ్ కప్ ఫీవర్‌నుసొమ్ము చేసకునేందుకు అన్నిపార్టీల నేతలు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇండియా ఫైనల్స్‌కు చేరడం, దీనికి ప్రత్యర్థి గట్టి పోటీ ఇచ్చే ఆస్ట్రేలియా కావడంతో ఈ మ్యాచ్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.

2003లో భారత్‌ను ఓడంచిన ఆస్ట్రేలియాతో లెక్క సరిచేయడానికి బారత్‌కు 20 ఏళ్ల తర్వా త వచ్చిన అవకాశం కావడంతో ఈమ్యాచ్ ఉత్కంఠ కలిగిస్తోం ది. దీంతో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు, తమ తమ నియోజకవర్గాల పరిధిలో క్రికెట్ అభిమానులు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించే పనిలో పార్టీల నేతలు ఉన్నారు. ఆయా ప్రాంతాల్లో పెద్ద పెద్ద ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేసి ఆదివారం మధ్యాహ్నం 2 గంటకు ప్రారంభమయ్యే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసే పనిలో పడ్డారు. ఇలా బిగ్ స్క్రీన్లను ఏర్పాటు చేసి మ్యాచ్‌ను లైవ్ ఇవ్వడం ద్వారా ముఖ్యంగా యువ ఓటర్లకు గాలం వేయవచ్చని నేతలు భావిస్తున్నట్లు తెలియవచ్చింది. మరోపక్క మ్యాచ్ మధ్యలో ఓవర్ పూర్తయినప్పుడు సెకన్ల వ్యవధిలో పలు ప్రకటనలు వస్తుంటాయి. ఆ సమయంలో తమ పార్టీ గుర్తుకు ఓటేయాలంటూ అభ్యర్థించే ప్రకటనలను ప్రసారం చేసే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. కాగా వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ప్రజలు ఒకే చోట వీక్షించేలా ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద పెద్ద స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేవ్‌లో 13 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో భారీ స్క్రీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రకటించింది. దాదాపు 2 లక్షల మందికి పైగా ఈ మ్యాచ్ చూసేలా పెద్ద పెద్ద స్క్రీన్లను వినియోగిస్తున్నట్లు తెలిపింది. ఇందుకయ్యే మొత్తం ఖర్చును అసోసియేషన్ భరిస్తోంది. దేశంలోనే తొలిసారిగా వరల్డ్ కప్-2003 సెమీ ఫైనల్ మ్యాచ్‌ను అభిమానులు వీక్షించే విధంగా విజయవాడ, విశాఖపట్నం, కడపలో ఏర్పాటు చేసిన బిగ్ స్క్రీన్లకు మంచి స్పందన వచ్చిందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఫైనల్ మ్యాచ్‌ను రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో క్రికెట్ ప్రియులు వీక్షించే విధంగా అందుబాటులోకి తెస్తున్నట్లు పేర్కొంది.

# సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా సోహైల్ తన్వీర్

## పాక్ క్రికెట్ మేనేజ్‌మెంట్‌లో కీలక నియామకాలు

**హైదరాబాద్, నవంబరు18, ప్రభాతవార్త:**ప్రపంచ కప్-2023 లో పేలవంగా ప్రదర్శించి ఘోర పరాజయం పాలైన పాకిస్థాన్ క్రికెట్‌కు సంబంధించి కింది నుండి పై స్థాయి వరకూ ప్రక్షాళన చేస్తోంది. వరల్డ్ కప్‌లో ఆడిన తీరుకు బాధ్యత వహిస్తూ జట్టు కెప్టెన్‌తో సహా, సెలక్షన్ బోర్డ్‌లో పలు కీలక వ్యక్తులు తమ తమ పదవులకు ఇప్పటికే రాజీనామా చేశారు. మరోపక్క పాకిస్థాన్ త్వరలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్ల నుండి. ఈ క్రమంలో ఆస్ట్రేలియాపర్యటనకు ముందే పాకిస్థాన్‌క్రికెట్ బోర్డు పలునియమాకాలు చేపట్టింది. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం టీ-20, టెస్ట్‌లకు కొత్త కెప్టెన్‌లను ప్రకటించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తాజాగా మేనేజ్‌మెంట్‌లోని కీలక పదవుల్లో నియామకాలు చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్థాన్ జూనియర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్‌గా మాజీ క్రికెటర్ సోహైల్ తన్వీర్‌ను నియమించింది. ఈ సెలక్షన్ కమిటీ పాకిస్థాన్ అండర్ 19 జట్టు సభ్యులను ఎంపిక చేస్తుంది. కింది స్థాయి నుండే సమర్థత కలిగిన వారిని ఎంపిక చేయనుంది. అలాగే చీఫ్ సెలెక్టర్‌కు సంబ్ధంధించి పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజామామ్ ఉల్ హాక్ వరల్డ్ కప్ సెమీస్‌లో ఓటమి తర్వాత తాజాగా చీఫ్ సెలక్టర్ పదవికి రాజీనామా చేశారు. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాజీ బౌలర్ వహాబ్ రియాజ్‌కు చీఫ్ సెలెక్టర్ బాధ్యతలను అప్పగించింది. కాగా 2008లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన రియాజ్ 27 టెస్ట్‌లు, 91 వన్డేలు, 36 టీ-20 మ్యాచ్‌లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 237 వికెట్లు తీశాడు. అలాగే డైరక్టర్ అండ్ హెడ్ కోచ్‌కు సంబంధించి పాకిస్థాన్ పురుషుల జట్టు డైరక్టర్, జట్టు హెచ్ కోచ్‌గా మాజీ క్రికెటర్ మహ్మద్ హాఫీజ్‌ను నియమించింది. హాఫీజ్ ఇది వరకూ బీసీబీ టెక్నికల్ కమిటీలో సభ్యునిగా ఉన్నాడు. ఇక పాకిస్థాన్ తరఫున హాఫీజ్ 55 టెస్ట్‌లు, 218 వన్డేలు, 119 టీ-20 మ్యాచ్‌లకు ప్రాతనిధ్యం వహించాడు. అన్ని ఫార్మాట్లలలో కలిపి 12,780 పరుగులు చేసి 253 వికెట్లు పడగొట్టాడు. వీటితో పాటు టీ-20 కెప్టెన్‌గా పేస్ బౌలర్ షహీన్ షా అఫ్రిదీని, టెస్ట్ కెప్టెన్‌గా బ్యాటర్ షాన్ మసూద్‌ను నియమించింది.

# హిందూజా చేతికి రిలయన్స్ కేపిటల్

**న్యూఢిల్లీ, నవంబరు 18:** ఒకప్పుడు దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా బిలియనీర్ల జాబితాలో అనిల్ అంబానీ ఒకరుగా నిలిచిన విషయం విదితమే. అయితే వాక్యపారాలు కుప్ప కూలడం తో ఆయన కంపెనీలు దివాలా తీశాయి. బిలియనీర్ కూడా పేదవాడిగా మారిపోయారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ కంపెనీ రిజల్యూషన్ ప్లాన్‌ను రిజర్వ్ బ్యాంకు ఆమోదించింది. రిజర్వ్ బ్యాంకరు తాజా చర్యతో హిందూజా గ్రూప్ కంపెనీ ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ లిమిటెడ్ (ఐఐహెచ్ఎల్) రిలయన్స్ కేపిటల్ కొనుగోలుకు మార్గం సుగమ మైంది. మరోవైపు రిలయన్స్ కేపిటల్ స్టాక్ బిఎస్ఇ ఇండెక్స్‌లో ట్రేడింగ్ పరిమితం చేయబడిన విషయం విదితమే. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ కేపిటల్ స్టాక్ మార్కెట్‌కు అడ్మినిస్ట్రేటర్ నవంబరు 17, 2023 లేఖ ద్వారా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నుంచి అందిన గ్రీన్ సిగ్నల్ గురించి వెల్లడించింది. అప్పుల ఊబిలో ఉన్న కంపెనీ కొనుగోలుకు హిందూజా గ్రూప్ రూ.9,650 కోట్లు వెచ్చించేందుకు ఆఫర్ చేసే అత్యధిక బిడ్డర్‌గా నిలిచింది. చెల్లింపుల్లో డిఫాల్ట్ కావడంతో పరిపాలనా సమస్యల దృష్ట్యా రిలయన్స్ కేపిటల్ బోర్డును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నవంబరు 29, 2021న రద్దుచేసిన విషయం విదితమే. దీంతో కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియ (సిఐఆర్‌పి)కి సంబంధించి రిజర్వ్ బ్యాంకు నాగేశ్వరరావు వైని నిర్వాహకుడిగా నియమించింది. ఫిబ్రవరి 2022లో రిలయన్స్ కేపిటల్ విక్రయానికి ఆర్‌బిఐ నియమించిన అడ్మినిస్ట్రేటర్ లిక్విడేషన్ ప్రక్రియలో భాగంగా బిడ్లను ఆహ్వానించింది.

# సిఇఒను తొలగించిన ఓపెన్‌ఎఐ

**ముంబై, నవంబరు 18:** ప్రస్తుతం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో చాట్‌జిపిటి పెను సంచనలంగా మారిన విషయం విదితమే. ఇది ప్రపంచ దిగ్గజాలైన గూగుల్-మైక్రోసాఫ్ట్ మధ్య పెద్ద పోటీకి తెరదీసింది. తాజాగా కంపెనీలో జరుగుతున్న పరిణామాలు వ్యాపార రంగంలోనే పెద్ద షాకింగ్ వార్తగా నిలిచింది. వాస్తవానికి ఓపెన్ ఎఐ సంస్థ చాట్‌జిపిటిని నిర్మించింది. ఈ కంపెనీకి సామ్ ఆల్ట్ మన్ సిఇఒగా ఉండేవారు. అయితే అతని పనితీరుతో తృప్తిచెందని కంపెనీ బోర్డు శామ్‌ను బోర్డు నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఆయన స్థానంలో తాత్కాలికంగా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మిరా మురాతీ బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రకటనతో కంపెనీ సహ-వ్యవస్థాపకుడు గ్రిగ్ బ్రోక్మెన్ కంపెనీని వీడుతున్నట్లు కొన్ని గంటల్లో ప్రకటించడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఫుల్‌టైమ్ సిఇఒ కోసం కంపెనీ అధికారిక శోధనను నిర్వహించనున్నట్లు బోర్డు ప్రకటించింది. యాప్‌ను విడుదల చేయాలనే ఆల్ట్‌మాన్ గత సంవత్సరం తీసుకున్న నిర్ణయం అతను ఊహించని విధంగా ఫలించింది. నిష్క్రమణపై స్పందిస్తూ, ఓపెన్ ఏఐలో తాను గడపిన సమయాన్ని ప్రేమిస్తున్నట్లు మాజీ సిఇఒ సామ్ ఆల్ట్‌మన్ పేర్కొన్నారు. ఆ సమయంలో ప్రతిభావంతులైన వ్యక్తులతో కలిసి పనిచేయడం ఇష్టపడ్డారని పేర్కొన్నారు. అయితే రానున్న కాలంలో ఆయన ప్రత్యర్థి కంపెనీల్లో చేరతారా అనే విషయం తెలియాల్సి ఉంది. ఇదే క్రమంలో నిష్క్రమించిన సహవ్యవస్థాపకుడు గ్రిగ్ కంపెనీ ప్రారంభం గురించి గుర్తుచేసుకున్నారు. 8యేళ్ల కిందట తన అపార్ట్‌మెంట్‌లో కంపెనీని ప్రారంభించినప్పటి నుంచి కలిసి నిర్మించడంపై తాను చాలా గర్వపడుతున్నానని చెప్పారు. బృందంగా కష్టమైన మరియు గొప్ప సమయాలను ఎదుర్కొన్నామని గుర్తుచేసుకున్నారు.




# నయా వ్యాపారంలోకి ముఖేష్ అంబానీ

**ముంబై, నవంబరు 18:** రిలయన్స్ జియో ఒక క్లౌడ్ ఆధారిత ల్యాప్‌టాప్‌ను ప్రారంభించాలని యోచిస్తోంది. దీనిని 'డంబ్ టెర్మినల్' అని పిలుస్తారు. దీని ధర సుమారు రూ.15వేలు ఉండనుంది. సాదారణంగా ఒక పర్సనల్ కంప్యూటర్ కొనడానికి ప్రస్తుతం రూ.50వేలు ఖర్చవుతుంది. అందుకే హార్డ్‌వేర్ అమ్మ కాలతో పాటుగా దేశంలో వినియోగదారులకు నెలవారీ క్లౌడ్ పర్సనల్ కంప్యూటర్లను సబ్‌స్క్రిప్షన్ ప్రాతిపదికన అందించాలని జియో యోచిస్తోంది. క్లౌడ్ ల్యాప్‌టాప్ మెమరీని, ప్రాసెసింగ్‌ను జియో క్లౌడ్‌కి మారుస్తుంది. దీని కారనంగా వినియోగదారులు వేగవంతమైన సేవలను పొందేందుకు వీలు కల్పించబడుతుంది. కొత్త కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్ కొనుగోలు చేయకూడదనుకునే వారు కంప్యూటింగ్ ఫీచర్‌లను యాక్సెస్ చేయడానికి క్లౌడ్ పిసి సాఫ్ట్‌వేర్‌ను ఏదైనా డెస్క్‌టాప్ లేదా స్మార్ట్‌టివిలో ఇన్‌స్టాల్ చేయవచ్చు. కేవలం జియో ఓఎస్ మాత్రమే కాకుండా విండోస్ కూడా సపోర్ట్ చేస్తుందా లేదా అనే విషయంపై ఇంకా స్పష్టత లేదు. ఈ క్లౌడ్ ల్యాప్‌టాప్‌ను దేశీయ మార్కెట్లలో తీసుకొచ్చేందుకు జియో ఇప్పటికే ప్రముఖ పిసి తయారీ సంస్థలైన హెచ్‌పి, ఏసర్, లెనోవోలతో కలిసి పనిచేస్తోందని తెలిసింది. అలాగే హెచ్‌పి క్రోమోడబుక్స్‌తో ఇప్పటికే ట్రయల్స్ నిర్వహించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న హైబ్రిడ్ వర్క్ ట్రెండ్, రిమోట్ వర్క్ కోసం డేటా సురక్షితంగా నిర్వహించుకునేందుకు జియో తీసుకొస్తున్న కొత్త సాంకేతికత ఎక్కువగా ఉపయోగపడుతుందని కంపెనీ చెబుతోంది. డిజిటల్ సేవల రంగంలో బలమైన ఉనికిని నెలకొల్పడానికి జియో విస్తృత లక్ష్యంతో భాగంగా తాజా వ్యూహాన్ని తీసుకొస్తోందని నిపుణులు చెబుతున్నారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.